జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
శనివారం 20 డిసెంబర్ 2025 పేజీలు : 14



2 లో..



### కమిషన్ చైర్మన్ల కుటుంబ సభ్యులు సందర్శన

## అర్హులైన ప్రతి విద్యార్థికి సంక్షేమ పథకాలు
# అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

ప్రభుత్వ విద్య, సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి విద్యార్థికి పూర్తిస్థాయిలో అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. ఫ్రీ మెట్రిక్ స్కాలర్షిప్ ల పై శనివారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో విద్య, సంక్షేమ శాఖలు, లీడ్ బ్యాంకు అధికారులతో సమావేశం నిర్వహించారు.

2 లో..





### శ్రీ లక్ష్మీ నరసింహస్వామి
## సన్నిధిలో ఆండాళ్ అమ్మ వారికి ఊంజల్ సేవోత్సవం

యాదగిరిగుట్ట డిసెంబర్19(ప్రజా జ్యోతి)

శ్రీ స్వామి వారి ఆలయంలో శుక్రవారం ఆండాళ్ అమ్మ వారికి ఊంజల్ సేవోత్సవం పాంచరాత్ర ఆగమ శాస్త్ర ప్రకారం ఆలయ అర్చకులు నిర్వహించారు. సాయంత్రం వేళ అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి ఊరేగించారు. అమ్మవారికి మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. అమ్మవారిని ప్రధాన ఆలయం నందు అద్దాల మండపంలో అధిష్టింపజేసి ఊంజల్ సేవోత్సవం నిర్వహించారు....





## లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

### లేబర్ ఆఫీస్ ముందు ధర్నాలో తుమ్మల వీరారెడ్డి

2 లో..

### డిజిటల్ అరెస్ట్ పేరుతో బారి 2
## మోసానికి పన్నాగం వేసిన సైబర్ నేరగాళ్లు

బాధితుడి నుండి 18 లక్షల రూపాయలు బదిలీ కాకుండా కాపాడిన నల్లగొండ జిల్లా సైబర్ క్రైమ్ పోలీస్
సైబర్ నేరగాళ్ల పట్ల జాగ్రత్తగా ఉండాలి సైబర్ క్రైమ్ డిఎస్పి లక్ష్మీనారాయణ





2

## యాదగిరి గుట్టలో వణికిస్తున్న చలిపులి

## పేదింటి బిడ్డను వరించిన విజయం

–గ్రూప్ 3 సాధించిన విజయ్ ను సన్మానించిన బిజెపి నాయకులు

హుజూర్ నగర్, డిసెంబర్ 19 (ప్రజా జ్యోతి):

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన గ్రూప్ - 3 ఫలితాలలో హుజూర్ నగర్ పట్టణానికి చెందిన నర్సింగ్ విజయ్ కుమార్ గౌడ్ ఎక్సైజ్ శాఖలో జూనియర్ అసిస్టెంట్ గా నియామకం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్, 15వ వార్డు యూత్ వారి ఆధ్వర్యంలో నర్సింగ్ విజయ్ కుమార్ గౌడ్ ని కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో సోమగాని నరసింహా గౌడ్, పొనుగుపాటి వెంకటేశ్వరరావు, రాతికింది వీరబాబు, బద్దుల నరేష్, కిట్టు, ఐల సాయి, అయిల అజయ్, నర్సింగ్ వినోద్, అఖిల్, లింగం నరేష్, పొనుగుపాటి విజయ్, గ్యాస్ వెంకటి, బత్తిని సత్యనారాయణ, మట్టపల్లి, యాలాద్రి తదితరులు పాల్గొన్నారు.



# డిజిటల్ అరెస్ట్ పేరుతో భారి మోసానికి పన్నాగం వేసిన సైబర్ నేరగాళ్లు

**బాధితుడి నుండి 18 లక్షల రూపాయలు బదిలీ కాకుండా కాపాడిన నల్లగొండ జిల్లా సైబర్ క్రైమ్ పోలీస్**

**సైబర్ నేరగాళ్ళ పట్ల జాగ్రత్తగా ఉండాలి సైబర్ క్రైమ్ డిఎస్పి లక్ష్మీనారాయణ**

**నల్గొండ డిసెంబర్ 19 (ప్రజా జ్యోతి)**

డిజిటల్ అరెస్ట్ అంటూ బెదిరింపులకు గురిచేస్తూ రూ.18 లక్షలు తమ అకౌంట్‌కి ట్రాన్స్‌ఫర్ చేయాలి, లేదంటే మిమ్మల్ని అరెస్ట్ చేస్తామని భయభ్రాంతులకు గురిచేసిన కేసును నలగొండ జిల్లా సైబర్ క్రైమ్ పోలీసులు వెంటనే స్పందించి బాధితుడి వద్ద నుండి నగదు బదిలీ కాకుండా కాపాడడం జరిగింది. నల్లగొండ పట్టణానికి చెందిన రిటైర్డ్ టీచర్ పుచ్చకాయల దేవేందర్ రెడ్డి పేరుతో సైబర్ నేరగాళ్లు కొత్త సిమ్ తీసుకుని అతనికి ఫోన్ కాల్ చేశారు. బెంగళూరులో అసాంఘిక కార్యకలాపాలు చేస్తున్నట్లు తప్పుడు ఆరోపణలు చేస్తూ అరెస్ట్ చేస్తున్నట్లు బెదిరించారు. అరెస్ట్ కాకుండా ఉండాలంటే తామిచ్చే అకౌంట్ నంబర్‌కు వెంటనే రూ.18 లక్షలు డిపాజిట్ చేయాలని డిమాండ్ చేశారు. వారి బెదిరింపులకు భయపడి బాధితుడు ప్రకాశం బజార్‌లోని ఎస్‌బీఐ బ్యాంక్‌కి వెళ్లి రూ.18 లక్షలు డిపాజిట్ చేయాలని మేనేజర్‌ను కోరాడు. దీంతో అనుమానం వచ్చిన మేనేజర్ వెంటనే సైబర్ క్రైమ్ పోలీసులకు సమాచారం ఇచ్చాడు. తక్షణమే సైబర్ క్రైమ్ డీఎస్పీ లక్ష్మీనారాయణ, ఎస్ఐ విష్ణుకుమార్, సిబ్బంది అక్కడికి చేరుకుని దేవేందర్ రెడ్డిని విచారించగా జరిగిన సంఘటన తెలపగా అతడికి వచ్చిన ఫోన్ కాల్ లిస్ట్‌ను పరిశీలించి సైబర్ నేరగాళ్లకు తిరిగి కాల్ చేసి ప్రశ్నించగా వారు తడపడుతూ వెంటనే ఫోన్ స్విచ్ ఆఫ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సైబర్ క్రైమ్ డీఎస్పీ మాట్లాడుతూ..డిజిటల్ అరెస్ట్ పేరుతో ప్రభుత్వ సంస్థలు లేదా అధికారులు గాని బెదిరించడం, భయపెట్టడం చేయరన్నారు. వీడియో కాల్స్ ద్వారా అరెస్టులు చేయరన్న విషయాన్ని అంతా గుర్తుంచుకోవాలన్నారు. అటువంటి కాల్స్ వస్తే నమ్మకుండా వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి ఫోన్ చేసి రిపోర్ట్ చేయాలని సూచించారు. సకాలంలో స్పందించి సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా కాపాడిన నల్లగొండ సైబర్ క్రైమ్ డీఎస్పీ లక్ష్మీనారాయణ, ఎస్ఐ విష్ణు, హెడ్ కానిస్టేబుల్ రియాజ్, కానిస్టేబుల్ మోక్షిద్ లను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అభినందించారు.

# పోచంపల్లిలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ల కుటుంబ సభ్యులు సందర్శన





**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 19 (ప్రజాజ్యోతి)**

శుక్రవారం 15 రాష్ట్రాలకు చెందిన 25 మంది పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ల కుటుంబ సభ్యులు భూదాన్ పోచంపల్లి గ్రామాన్ని సందర్శించారు. తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ డిప్యూటీ సెక్రటరీ సరిత నేతృత్వంలో జరిగిన ఈ పర్యటనలో స్థానిక చేనేత పరిశ్రమలు, కార్మికుల గృహాలు, చేనేత సహకార సంఘాలు, వస్త్ర తయారీ విధానాలు, మరియు ఎగుమతుల ప్రక్రియలను వారు పరిశీలించారు. పర్యటనలో వారు చీరలు కూడా కొనుగోలు చేసి, స్థానిక చేనేత కార్మికులను ప్రోత్సహించారు. జిల్లా చేనేత సహాయ సంచాలకులు ఏ. శ్రీనివాస్, తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మార్వై వెంకట్ రెడ్డి, చేనేత సహకార సంఘం అధ్యక్షులు భారత్ వాసుదేవ్, తడక రమేష్, టై అండ్ డై అధ్యక్షులు భారత్ లవ కుమార్, ప్రధాన కార్యదర్శి మూసోర్రి నరసింహ, సహకార సంఘ డైరెక్టర్ గంజి అంజయ్య తదితరులు మార్గదర్శకత్వం అందించారు.

# లేబర్ కోడ్ లను రద్దుచేయాలి

**లేబర్ ఆఫీస్ ముందు ధర్నా లో తుమ్మల వీరారెడ్డి**

నల్లగొండ డిసెంబర్ 19 (ప్రజా జ్యోతి )

తెలంగాణ మెడికల్ మరియు సేల్స్ రిప్రజెంటేటివ్ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు డిసెంబర్ 19 న డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ ఆఫీస్ నల్గొండ వద్ద మెడికల్ రిప్రజెంటేటివ్స్ పెద్ద ఎత్తున ధర్నా చేపట్టారు.నల్గొండ జిల్లా అధ్యక్షులు పాల్వాయ్ హరిప్రసాద్ ఆధ్వర్యంలో కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని ,సేల్స్ ప్రమోషన్ ఎంప్లాయిస్ యాక్ట్ ను పరిరక్షించాలని, ప్రజలకు సరసమైన ధరలకు ప్రాణాంతక తదితర మందులను సరసమైన ధరలకు సరఫరా చేయాలని, అలాగే మెడికల్ రిప్స్ కు న్యాయమైన వేతనాలు ఇవ్వాలని, 8 పనిగంటలు అమలుపరచాలని, మేనేజ్మెంట్ల వేధింపులు ఆపాలని, మెడికల్ రంగంలో కార్పొరేట్ల ఆధిపత్యాన్ని తగ్గించాలని తదితర డిమాండ్లతో డిప్యూటీ లేబర్ కమిషనర్ కి మెమరండం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు కామ్రేడ్ వీరారెడ్డి, సిఐటియు పట్టణ కన్వీనర్ అవుట రవీందర్ మరియు జిల్లా మెడికల్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఉప కార్యదర్శి పవన్ నల్గొండ టౌన్ మెడికల్ మరియు కెమిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు పి.రఘుపతి కార్యదర్శి వి శ్రీనివాసులు, కోశాధికారి జి వెంకటేశ్వర్లు మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నిరంజన్, నల్గొండ జిల్లా కార్యదర్శి సోమా స్వామి ఉప కార్యదర్శులు జీవన్, తాజుద్దీన్, ఉపాధ్యక్షుడు చందు గౌడ్, కోశాధికారి అనుదీప్, కౌన్సిల్ జాయింట్ కన్వీనర్స్ పోలా రమేష్,, ముకేష్, మరియు కార్యావర్గ సభ్యులు అనిల్, శ్రీనివాస్, నరేశ్, ఉమశంకర్, తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్టలో వణికిస్తున్న చలిపులి.

**యాదగిరిగుట్ట డిసెంబర్19(ప్రజా జ్యోతి)**

తెలంగాణలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన యాదగిరి లక్ష్మి నరసింహ స్వామి కొలువైన ప్రాంతంలో గత కొన్ని రోజుల నుంచి చలి పులి అక్కడి ప్రజలను తీవ్రంగా వణికిస్తోంది. సాయంత్రమయ్యిందంటే చాలు ప్రజలు ఇండ్లలో నుండి బయటకు రాలేకపోతున్నారు. ప్రధానంగా యాదగిరిగుట్ట అంగడి శ్రీరామ్ నగర్ కాలనీ, గుల్లపల్లి తదితర ప్రాంతాల్లో చలి వాతావరణం తీవ్రంగా కొనసాగుతోంది. గజగజలాడిస్తున్న చలి నుంచి తమను తాము కాపాడుకోవడానికి రాత్రి వేళల్లో చలిమంటలు వేస్తున్నారు. మరి కొన్ని రోజులు ఇదేవిధంగా చలి కొనసాగుతుందని వాతావరణ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో చలి నుండి రక్షణగా ప్రజలు అనేక జాగ్రత్తలు పాటిస్తున్నారు. ఈ చలితో యాదగిరిగుట్ట దర్శనానికి వస్తున్న భక్తులు ఇబ్బందులు పడుతున్నారు.

# అర్హులైన ప్రతి విద్యార్థికి సంక్షేమ పథకాలు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్లగొండ , డిసెంబర్ 19 (ప్రజా జ్యోతి ప్రతినిది)**

ప్రభుత్వ విద్య, సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి విద్యార్థికి పూర్తిస్థాయిలో అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. ఫ్రీ మెట్రిక్ స్కాలర్షిప్ ల పై శనివారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో విద్య, సంక్షేమ శాఖలు, లీడ్ బ్యాంకు అధికారులతో సమావేశం నిర్వహించారు. స్కాలర్షిప్ దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన, అర్హత, నిర్ధారణ, బ్యాంకు ఖాతాల ధ్రువీకరణ వంటి అన్ని దశలను సమయపాలనతో పూర్తి చేయాలని సూచించారు. ప్రత్యేకంగా బ్యాంకు ఖాతాల అనుసంధానంలో లోపాలు, ఆధార్ సీడింగ్ సమస్యల వల్ల విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా లీడ్ బ్యాంక్ అధికారులు చర్యలు తీసుకోవాలని చెప్పారు. 50 శాతం దరఖాస్తులు పూర్తిచేసిన మండలాలు 100% పూర్తి చేసే విధంగా ప్రయత్నం చేయాలని ఎం ఈ ఓ లకు ఇచ్చిన టార్గెట్ ను పూర్తి చేయాలని కోరారు . జిల్లాలో 6 శాతం ఉన్న స్కాలర్షిప్ దరఖాస్తులను 60% పూర్తి చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జిల్లా కు అభినందనలు తెలియజేశారని, ఇది అందరి సమిష్టి కృషి అని తెలిపారు. 100% దరఖాస్తులు పూర్తిచేసిన తిరుమలగిరి సాగర్ ఎం ఈ ఓ ను కలెక్టర్ అభినందించారు. విద్యాశాఖ, సంక్షేమ శాఖ అధికారులు విద్యాసంస్థల స్థాయిలో అవగాహన కల్పిస్తూ విద్యార్థులు స్కాలర్షిప్లకు దూరం కాకుండా పర్యవేక్షణ చేసి స్కాలర్షిప్ అందే విధంగా చూడాలని అన్నారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జే .శ్రీనివాస్,జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి ,జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శశికళ లీడ్ బ్యాంకు జిల్లా మేనేజర్ శ్రామిక్,తదితరులు ఉన్నారు.



# అమావాస్య అన్నప్రసాద వితరణ



ఆలేరు డిసెంబర్ 19 ప్రజా జ్యోతి

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ మండల ఆర్య వైశ్యుల ఆధ్వర్యంలో అమావాస్య అన్నప్రసాద వితరణ కార్యక్రమం శుక్రవారం బస్టాండ్ దగ్గర నిర్వహించగా అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ మన పూర్వీకులు పెద్దలు చెప్పిన ప్రకారము అమావాస్య రోజు అన్న ప్రసాదం చేయడం చాలా శేష్కరము ప్రతి నెల అమావాస్య రోజు దాతల సహకారంతో అన్నప్రసాద కార్యక్రమం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నీల రామన్న, ఐడియా శ్రీను, సంతోష్ రవి వీరేశం ప్రకాష్ చంద్రశేఖర్ ఆంజనేయులు రఘు, ప్రకాష్ ,ఆంజనేయులు, శ్రీనివాస్ ,మల్లేష్ ,వెంకటేష్, వీరేశం, వరప్రసాద్, మల్లికార్జున్, కృష్ణ ,మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధికి తోడ్పడుతా

కాటేపల్లి సర్పంచ్ పచ్చిమట్ల జయమ్మ మదర్ గౌడు




ఆలేరు డిసెంబర్ 19 ప్రజా జ్యోతి

గ్రామ అభివృద్ధికి ఎప్పటికైనా ముందుండి పనిచేస్తానని కాటేపల్లి గ్రామ సర్పంచ్ పచ్చిమట్ల జయమ్మ మదర్ గౌడ్ అన్నారు. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని కాటేపల్లి గ్రామంలో మీడియా సమావేశం నిర్వహించి సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో ప్రజలతో మమేకమై ఉండి ఏ సమస్య రాకుండా చూసుకుంటామన్నారు. గ్రామ ఓటర్లు ఎప్పుడు లేని మెజార్టీతో గెలిపించాలని వారికి ఎప్పటికైనా రుణపడి ఉంటానాని తెలిపారు. పార్టీలకు అతీతంగా పనిచేసి గ్రామ అభివృద్ధికి తోడ్పడుతా నన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# గ్రామంలో ఇచ్చిన మాట నెరవేరుస్తా

ఆరెగూడెం సర్పంచ్ దివ్య మకరజ్యోతి కార్తీక్

ఆలేరు డిసెంబర్ 19 ప్రజా జ్యోతి

గ్రామ అభివృద్ధి కొరకు అందరి సమక్షంలో పని చేసి చూపిస్తానని ఆరెగూడెం సర్పంచ్ దివ్య మకర జ్యోతి కార్తీక్ అన్నారు. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని అరే గూడెం గ్రామంలో విలేఖరల సమావేశంలో వారు మాట్లాడుతూ గ్రామంలో సిసి రోడ్లు వేయిస్తానన్నారు. మంచినీటి సమస్య రాకుండా చూసుకుంటానన్నారు. స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహకారంతో నిధులు తీసుకొచ్చి పనిచేస్తామన్నారు. గ్రామంలో వీధిలైట్ల సమస్య లేకుండా చేస్తానన్నారు.



# ఉప్పరపల్లిలో కాంగ్రెస్ అభ్యర్థి అఖండ విజయం

## గ్రామాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తా:మెండె వెంకటయ్య

చింతపల్లి డిసెంబర్ 19(ప్రజాజ్యోతి)

చింతపల్లి మండలం ఉప్పరపల్లి గ్రామపంచాయతీలోని స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మెండే వెంకటయ్య ఘనవిజయం సాధించారు.ఈ గ్రామంలో బీజేపీ,బిఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీలకు సంబంధించిన అభ్యర్థులు పోటీ చేయగా ఇరు పార్టీల ప్రత్యర్థులపై కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి మెండే వెంకటయ్య 70 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండటంతో మెండే వెంకటయ్యి స్థానికులకు అందుబాటులో ఉండి వివిధ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే వాడని గ్రామస్తులు తెలిపారు.గత 2 నెలల క్రితం కురిసిన భారీ వర్షాలకు ఉప్పరపల్లి గ్రామం జలాదిగ్బం అయింది.ఇదే సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడంతో గ్రామాన్ని సందర్శించి హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి ఎమ్మెల్యే బాలునాయక్ 7 కోట్ల రూపాయల నిధులు కేటాయించడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.ఇదే కాకుండా గ్రామంలో నెలకొన్న వివిధ గ్రామ సమస్యలకు పరిష్కారం చూపినట్లు పలువురు తెలిపారు.దీంతో స్థానిక ఎన్నికల్లో వేరే పార్టీల నాయకులకు సర్పంచిగా అవకాశం ఇవ్వకుండా మెండే



వెంకటయ్యను సర్పంచిగా గెలిపించుకున్నారు.ఇరు పార్టీల అభ్యర్థులపై 70 ఓట్ల మెజారిటీతో గెలిచిన గ్రామ ప్రజలకు ఎల్లవేలల రుణపడి ఉంటానని సర్పంచి మెండే వెంకటయ్య తెలిపారు.గ్రామస్తుల నమ్మకాన్ని వమ్ము కాకుండా చూస్తానని ప్రజలకు గాని, గ్రామ సమస్యలను పరిష్కారం కోసం తప్పనిసరి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# సీఎల్పీ లో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే- డీసీసీ అధ్యక్షుడు బీర్ల అయిలయ్య..

యాదగిరిగుట్ట డిసెంబర్19(ప్రజా జ్యోతి)

:కేటీఆర్ ను చూస్తే జాలేస్తుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే– డీసీసీ అధ్యక్షుడు బీర్ల అయిలయ్య గ హైదరాబాద్ లోని సీఎల్పీ లో శుక్రవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ .సర్పంచ్ ఎన్నికల్లో చిత్తు చిత్తుగా ఓడిపోయినా ఆయన విజయోత్సవాలు, ఆత్మీయ సమ్మేళనాల పేరు జిల్లాల పర్యటనలకు వెళ్లడం చూస్తే నవ్వు వస్తుందన్నారు.అసమర్థుడి జీవ యాత్ర లాగా కేటీఆర్ టూర్లున్నాయి.ఓడిపోయిన సర్పంచ్ లను ఓదార్చడం కోసం ఆయన ఓదార్పు యాత్రలు చేస్తున్నట్లుంది..కవిత దెబ్బకు కూలిపోతున్న పార్టీని కాపాడుకోవడానికి కేటీఆర్ నానా పాట్లు పడుతున్నాడు..పార్టీ చిత్తుగా ఓడిపోయిన తర్వాత విజయోత్సవ సభలు నిర్వహిస్తున్న తీరు చూస్తుంటే కేటీఆర్ మానసిక స్థితి పైన డౌట్ వస్తుంది..రాష్ట్ర వ్యాప్తంగా 12703 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరిగితే కాంగ్రెస్ పార్టీ 8,335 సర్పంచ్ లను గెలుచుకుంది..బీఆర్ఎస్ , బీజేపీ కలిపి 4,221 సర్పంచ్ లు గెలుచుకున్నారు..అంటే కాంగ్రెస్ పార్టీ కి 66 శాతం సీట్లు వచ్చాయి...కేటీఆర్ విజయోవత్సవ సభ నిర్వహించిన యాదాద్రి జిల్లాలో మొత్తం 480 సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు జరిగితే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు 290 చోట్ల విజయం సాధించారు..బీఆర్ఎస్ సర్పంచ్ లు 165 మంది, బీజేపీ వాళ్లు 13 మంది గెలిచారు..దాదాపు గా 60 శాతం సీట్లు కాంగ్రెస్ ర్టీ సాధించింది.. మరీ కేటీఆర్ ఎందుకు విజయోత్సవాలు, ఆత్మీయ సమ్మేళనాలు ఎందుకు నిర్వహించినట్లు..?..ఆడో ఇడో గెలిచిన సర్పంచ్ లను కాపాడుకోవడం కోసం కేటీఆర్ తాపత్రయ పడుతున్నాడు..గ్రామాల్లో స్థానిక సమీకరణాల వల్ల కొన్ని చోట్ల బీఆర్ఎస్ వాళ్ల ను గెలిపించారు..కేసీఆర్ ఫామ్ హౌస్ నిద్ర, కేటీఆర్ గెస్ట్ హౌస్ పాలిటిక్స్ చూసిన తర్వాత ఆ సర్పంచ్ లు కూడా బీఆర్ఎస్ లో మిగలరు.. అందుకే కేటీఆర్ హడావుడి సభలు నిర్వహించి వాళ్లను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డాడు..దౌర్జన్యం చేసి గెలిచారని కాంగ్రెస్ పైన కేటీఆర్ అర్థం పర్థం లేని మాటలు మాట్లాడుతున్నాడు..పోలీసులతో కలిసి బెదిరించారని అనవసరమైన ఆరోపణలు చేస్తున్నాడు.. కాంగ్రెస్ పార్టీ బెదిరింపులకు దిగి దౌర్జన్యాలు చేస్తే బీఆర్ఎస్ నుంచి సర్పంచ్ లు ఎలా గెలిచారు..?..మేం ప్రజాస్వామ్యయుతంగా వ్యవహారించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా 4 వేల మంది బీఆర్ఎస్ సర్పంచ్ లు గెలిచే వాళ్లా..?..పదేళ్లలో ప్రతిపక్షాల తరుపున గెలిచిన ఏ ఒక్కరిని పార్టీలో ఉండనివ్వకుండా ప్రలోభాలు పెట్టి, బెదిరించి బీఆర్ఎస్ లో చేర్చుకున్నారు.. 2019 లో జరిగిన సర్పంచ్ ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ ఎన్నో అరాచకాలు చేసింది.. అయినా అప్పుడు మా కాంగ్రెస్ కార్యకర్తలు ఎదురొడ్డి నిలబడ్డారు..అధికారం పోయాక కేటీఆర్ సన్నాయి నొక్కులు నొక్కుతున్నాడు..సర్పంచ్ ఎన్నికలు అత్యంత ప్రశాంతంగా జరిగాయి.. చిన్న చిన్న ఘటనలు తప్పితే ఎక్కడా ఒక పెద్ద ఘర్షణ జరగలేదు.. కేటీఆర్ మాత్రం నోటీకొచ్చిన ఆరోపణలు చేసి శునకానందం పొందుతున్నాడు.యాదాద్రి జిల్లాలో అంత అభివృద్ధి చేస్తే ఆలేరు, మునుగోడు, భువనగిరి లో ఎందుకు బీఆర్ఎస్ అభ్యర్థులను చిత్తుగా జనం ఓడించారు..? కేటీఆర్ పిచ్చి మాటలు వినడానికి తెలంగాణ ప్రజలు తెలివి తక్కువ వాళ్లు కాదు..కేటీఆర్.. నువ్వెన్ని ప్రయత్నాలు చేసిన బీఆర్ఎస్ ఇక లేదు.. నీ పార్టీ పని ఖతం..బీఆర్ఎస్ పడవకు కవిత పెద్ద బొక్క పెట్టింది.. అది నడి సముద్రం మునిగిపోయే నావ లాంటిది.. జిల్లా పరిషత్ ఎన్నికల్లో ఘన విజయం సాధిస్తామని కేటీఆర్ కాకమ్మ కబుర్లు చెపుతున్నాడు..అప్పటి వరకు పార్టీ లో నీ పోస్టు ఉంటుందో ఊడుతుందో చూసుకో..కవిత ఒక వైపు, హరీష్ రావు మరో వైపు నీ పార్టీకి గుండు కొట్టే పనిలో ఉన్నారు..ముందు పార్టీని కాపాడుకో..ఆ తర్వాత నువ్వు మిగిలితే చూద్దాం..రాష్ట్రంలో ఏ ఎన్నిక వచ్చినా మా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ దే విజయం.అసెంబ్లీలో గెలిచాం.పార్లమెంటులో బీఆర్ఎస్ ను జీరో చేశాం..కంటోన్మెంట్ లో మూడో స్థానానికి నెట్టాం.. జూబ్లీహిల్స్ లో 25 వేల మెజార్టీతో గెలిచాం.. సర్పంచ్ ఎన్నికల్లో చిత్తు చేశాం.ఇప్పటికే నిరూపించాం.. భవిష్యత్తులో ఎప్పుడైనా సవాల్ చేసి విజయం సాధిస్తాం



# టీఎస్ యూటీఎఫ్ జిల్లా జిల్లా స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలి......

## టి ఎస్ యు టి ఎఫ్ జిల్లా కార్యదర్శి డి.లాలు...

మోతె డిసెంబర్ 19( ప్రజా జ్యోతి )



తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా కమిటీ విస్తృత స్థాయి సమావేశాలను విజయవంతం చేయాలని టి ఎస్ యు టి ఎఫ్ జిల్లా కార్యదర్శి డి. లాలు పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రచార కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ నెల 21న తుంగతుర్తి మండల శాఖ ఆధ్వర్యంలో తుంగతుర్తి మండల కేంద్రంలో జిల్లా కమిటీ విస్తృతస్థాయి సమావేశాలు జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో విద్యారంగ సమస్యలపై చర్చించి పలు తీర్మానాలు చేయనున్నట్లు పేర్కొన్నారు. కావున మోతె మండలం నుంచి ఉపాధ్యాయులు, విద్యాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలపై దాటవేత ధోరణి ప్రదర్శిస్తుందని అది మంచిది కాదు అని తెలిపారు. ఇప్పటివరకు ఉద్యోగులకు రావలసిన ఐదు డిఏలను వెంటనే మరియు పిఆర్సిని ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శోభాబాయి, మండల అధ్యక్షులు డి. నరేందర్, మండల ఉపాధ్యక్షులు కవిత, ఎం. యాదయ్య, కె. సాయిశ్యామ్, డి. లకుపతి, ఉషారాణి, గురులక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# పల్లెలో కాంగ్రెస్ జోరు.

తుంగతుర్తి నియోజకవర్గం టిపిసిసి సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొలిపాక సాయికుమార్

నాగారం డిసెంబర్ 19 ప్రజా జ్యోతి.



తుంగతుర్తి నియోజకవర్గం లో మరో సారి కాంగ్రెస్ పార్టీ గ్రామపంచాయితీ ఎన్నికల లో పూర్తి అధికృత ను ప్రదర్శించింది. నియోజకవర్గం లో మొదటి విడుత లో తుంగతుర్తి, తిరుమల గిరి, నూతనకల్, జాజిరెడ్డి గూడెం, నాగారం, మద్దిరాల, శాలిగౌరారం, మూడవ విడుత లో అడ్డగూడూర్, మోత్కూర్ మండలాల్లో ఎన్నికలు జరిగాయి.రెండు విడతల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులే విజయం సాధించారు. 155 స్థానాల్లో 101 స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలుపొందడం జరిగింది...అసెంబ్లీ, పార్లమెంట్ లకు జరిగిన ఎన్నకల్లో మెజారిటీ వచ్చిందో అలానే ఇప్పుడు కూడా మెజారిటీ అభ్యర్థులు గెలుపొందారు. అది ఏ ఎన్నిక అయిన పంచాయతీ నుండి పార్లమెంట్ వరకు కాంగ్రెస్ దే గెలుపు. కాంగ్రెస్ కు కంచు కోట తుంగతుర్తి, 2014,2019 అసెంబ్లీ ఎన్నికల్లో కూడా టికెట్ ఆలస్యం కావడం, నాయకుల మధ్య చిన్న, చిన్న మనస్పర్థల తో కొన్ని అక్రమాల తో ప్రత్యేర్థులు గెలిచారు, కానీ కాంగ్రెస్ ను తుంగతుర్తి నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ ని ఓడించే శక్తి ఎవ్వరికి లేదు. బిఆర్ఎస్ నాయకులను ప్రజలు నమ్మి మోసపోయారు ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా మోసపూరిత ప్రచారాలను సోషల్ మీడియా లో తప్పుడు సమాచారం ప్రసారం చేస్తారు. కాంగ్రెస్ ఇస్తున్న సంక్షేమ పథకాల ను ప్రజల్లోకి తీసుకెళ్లాం, కాంగ్రెస్ ప్రభుత్వం ని ప్రజలు ఆశీర్వదిస్తున్నరు, పార్టీ బలోపేతం కోసం కష్టపడ్డ ప్రతి యొక్క కార్యకర్తకి ధన్యవాదాలు..

# ప్రజలతో మమేకమై ఉంటా

## దిలావర్పూర్ సర్పంచ్ గోళ్లను ఆంజనేయులు


ఆలేరు డిసెంబర్ 19 ప్రజా జ్యోతి




గ్రామ ఓటర్లతో మమేకమై ఉంటూ అభివృద్ధి చేయాలంటే వారి సమక్షంలోనే జరుగుతుందని గ్రామ సర్పంచ్ గోలను ఆంజనేయులు అన్నారు. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని దిల్వర్ పూర్ గ్రామంలో మీడియా సమావేశం లో మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా పనిచేసి గ్రామ అభివృద్ధికి తోడ్పడతానన్నారు. యువతకు ఉపాధి కొరకు తోడ్పడుతానన్నారు. గ్రామంలో ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు

## సొంత గ్రామంలో సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన ఉమేష్ ఎక్కలదేవి

రాజాపేట, డిసెంబర్ 19, (ప్రజా జ్యోతి) తాను పుట్టిన గడ్డ రుణం తీర్చుకునే కార్యక్రమానికి డాక్టర్ ఉమేష్ ఎక్కలదేవి శ్రీకారం చుట్టారు. హంస హెూమియోపతి మెడికల్ కాలేజ్, హాస్పిటల్ అండ్ రీసెర్చ్ సెంటర్ ఆధ్వర్యంలో గురువారం రాజాపేట గ్రామంలో జరిగిన మెగా మెడికల్ క్యాంప్ విజయవంతమైంది . ఈ కార్యక్రమానికి ఎండి డాక్టర్ ఉమేష్ ఎక్కలదేవి పాల్గొని వివిధ రకాల వ్యాధులకు చెందిన 500 మంది రోగులకు ఉచితంగా సలహాలు, హెూమియో మందుల పంపిణీ, రక్త పరీక్షలు, ఈసీజీ పరీక్షలు చేశారు. ప్రత్యేక వైద్య నిపుణుల బృందం చే పరీక్షలు నిర్వహించారు. రెండు రోజులుగా వైద్య విద్యార్థులచే ఇంటింటి సర్వే నిర్వహించి తగు సూచనలు ఇచ్చారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్ కోయ మధు, ఉప సర్పంచ్ నమిల కేదారి, ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామ పెద్దలు ఎర్రగోకుల జస్వంత్, రేగు సిద్ధులు, గుర్రం నరసింహులు, ఎర్రగోకుల నాగార్జున, శంకర్, సంపత్ పలువురు పెద్దలు పాల్గొన్నారు. రాజాపేటలో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించడం పట్ల సంతోషం వ్యక్తం చేసి కృతజ్ఞతలు చెప్పారు. డా. శ్రీనివాస్ బాబు, డా. మస్తాన్ వాలీ, డా. నిరీక్షణ, డా. సరిత, డా. శ్వేతల, 100 కు పైగా పిజి విద్యార్థులు, ఇంటర్న్స్, ఫైనల్ ఇయర్ విద్యార్థులు సేవలు అందించారు. రాజాపేట గ్రామానికి చెందిన డా. ఉమేష్ ఎక్కలదేవి, తన మిత్రుడు ఉప్పల రమేష్ సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించినందుకు సంతోషం వ్యక్తం చేశారు. మెడికల్ క్యాంప్ సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవలను కొనసాగిస్తామని తెలిపారు.



# మల్ల గూడెం ఉపసర్పంచిని సత్కరించిన కేటీఆర్

రాజాపేట డిసెంబర్ 19 ( ప్రజా జ్యోతి)



రాజాపేట మండలం మొల్లగూడెం గ్రామ ఉపసర్పంచి రెడ్డబోయిన కవిత రాజు ను టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీమంత్రి కేటీఆర్ ప్రత్యేక మెమొంటో అందజేసి సత్కరించారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచి, ఉపసర్పంచి ప్రజాప్రతినిధులను ప్రత్యేక సమావేశంలో కేటీఆర్ సత్కరించిన సందర్భంగా కవితను కూడా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి బూడిద బిక్షమయ్యగౌడ్, మొల్ల గూడెం గ్రామ సర్పంచి జెన్నపల్లి బాలరాజు రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ తదితరులున్నారు.

# వైద్యాధికారి రాక ఖాళీగా ఉన్న కుర్చీ.

## సకాలంలో విధులకు హాజరుకాని వైద్యాధికారి.......

## కలెక్టర్ స్పందించాలని పలువురి డిమాండ్.....

రాజాపేట, డిసెంబర్ 19, (ప్రజా జ్యోతి),రాజాపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి లో విధులు నిర్వహిస్తున్న వైద్యాధికారి సకాలంలో విధులకు హాజరు కావడంలేదని ఆసుపత్రికి వచ్చిన పేషెంట్లు ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఉదయం 10 గంటల వరకు కూడా సదర్ డాక్టర్ రాకపోవడంతో పేషెంట్లు నిరీక్షించి ప్రైవేటు ఆసుపత్రికి వైద్య పరీక్షల కోసం వెళ్లారు. ఈ విషయంపై కలెక్టర్ స్పందించాలని తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేశారు. డాక్టర్ తో పాటు ఆస్పత్రిలోని మరికొందరు సిబ్బంది కూడా విధులకు సక్రమంగా హాజరు కావడం లేదని పేషెంట్లు ఆరోపించారు. ఈ విషయంపై డాక్టర్ ను వివరణ కోరే ప్రయత్నం చేయగా అందుబాటులో లేరు.



# గొంగిడి దంపతుల సమక్షంలో టిఆర్ఎస్ లో చేరుతున్న కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు.

రాజాపేట, డిసెంబర్ 19, (ప్రజా జ్యోతి) రాజపేట మండలం



నర్సాపూర్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎమ్మ ఎల్లయ్య కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలో గొంగిడి సునీత మహేందర్ సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా ఆయనకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి నాగర్తి గోపి, యెమ్మ భాస్కర్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

# మాటూరు సర్పంచ్ సిద్దులుకు సన్మానం

## ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఐలయ్య



ఆలేరు డిసెంబర్ 19 ప్రజా జ్యోతి

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని మాటూరు గ్రామానికి నూతనంగా సర్పంచ్ గా ఎన్నికైన జనే సిద్దులు ను శుక్రవారం ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య వారికి శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మల్లేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ ఇల్లెందుల మల్లేష్, మాజీ ఎంపీటీసీ అంబాల శ్రీనివాస్, బంద్రు శ్రీనివాస్, నాయకులు అశోక్ ,శ్రీనివాస్, నరేష్, సిద్దులు ,నర్సింగ్ , గణేష్ తదితరులు పాల్గొన్నారు.

### నూతన కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక..

నూతనకల్.. డిసెంబర్ 19 ప్రజా జ్యోతి :

మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామంలో శుక్రవారం నూతన కాంగ్రెస్ గ్రామ కమిటీని ఎన్నుకున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి తెలిపారు.గ్రామ శాఖ అధ్యక్షులుగా పులుసు సైదులు, ఉపాధ్యక్షులుగా బాణాల మల్లారెడ్డి,కాం



ర్యద రి ్యగా పంతం వెంకన్న లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి గుగులోతు కృష్ణ నాయక్,బాణాల సుదర్శన్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల నాగమల్లు,మోహన్ రెడ్డి, బత్తుల మల్లయ్య,నర్సిరెడ్డి, పంతం వెంకన్న,సురేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# సర్పంచ్ అభ్యర్థిగా గెలుపొందిన బల్లూరి స్నేహ దుర్గయ్య సన్మానం

## గ్రామంలో ప్రజలకు మెరుగైన పాలన అందించాలి

## ఐటీ, ఎడ్యుకేషన్ మినిస్టర్ నారా లోకేష్ లీగల్ అడ్వైజర్ జడ్జి రామకృష్ణ



కోదాడ టౌన్, డిసెంబర్ 19 (ప్రజా జ్యోతి):

కోదాడ, గణపవరం గ్రామపంచాయతీ ఎన్నికలలో సర్పంచి స్వతంత్ర అభ్యర్థిగా విజయం సాధించిన బల్లూరు స్నేహ దుర్గయ్య లు అభినందనీయములు అని ఐటి ఎడ్యుకేషన్ మినిస్టర్ నారా లోకేష్ లీగల్ అడ్వైజర్ జడ్జి రామకృష్ణ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గణపవరం గ్రామంలో ఈ మధ్యకాలంలో జరిగిన స్థానిక సంస్థ ఎన్నికలలో గణపవరం గ్రామం నుండి స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా గెలుపొందిన బల్లూరి స్నేహ దుర్గయ్యను ఆయన ఘనంగా సన్మానించి మాట్లాడుతూ గ్రామంలో విద్యావంతులను మేధావులను పెద్దల సహకారంతో సమస్యలను తెలుసుకొని వాటిని తీర్చడంలో ముందుండాలని అన్నారు. గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లి జిల్లాలోనే గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చిన్న రెడ్డి, పొశం కృష్ణయ్య, శాంకురి గురవయ్య, వరహల్ రెడ్డి, కసాని శ్రీను, దనమూర్తి, పొశం శ్రీను, మూసిని శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ గోరుగంటి సువర్ణ రవీందర్‌ను అభినందించిన ఎమ్మెల్యే కుంభం

భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 19 (ప్రజాజ్యోతి):



మండలంలోని దంతూరు గ్రామానికి నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ గోరుగంటి సువర్ణ రవీందర్, ఉప సర్పంచ్ బింగి పూజతో పాటు వార్డు సభ్యులను భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించారు. శు క్రవారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో జరిగిన ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ నాయకులు మన్నే వెంకటరెడ్డి నేతృత్వం వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గోరుగంటి సువర్ణ రవీందర్, ఉప సర్పంచ్ బింగి పూజ ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి గ్రామ అభివృద్ధికి సంబంధించిన అంశాలపై చర్చించారు. ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల విశ్వాసంతో ఎన్నికైన ప్రజాప్రతినిధులు ఆ నమ్మకాన్ని నిలబెట్టే విధంగా పనిచేయాలని సూచించారు. దంతూరు గ్రామ అభివృద్ధికి తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. గ్రామంలో చేపట్టే అభివృద్ధి పనులకు అవసరమైన నిధులు, ప్రభుత్వ సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ధోటి కుమార్ యాదవ్, మాజీ ఉప సర్పంచ్ బోదాసు శ్రీను, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బోదాసు చిన్న ఈదయ్య, మాకోలు శ్రీనివాస్, రాజు గౌడ్, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, వార్డు సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు స్వెటర్లు బహుకరణ..

నూతనకల్.. డిసెంబర్ 19 ప్రజా జ్యోతి :

మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు పాత సూర్యాపేట గ్రామానికి చెందిన,ప్రాథమిక పాఠశాల ఎర్రపహాడ్ గ్రామంలో ఉపాధ్యాయుడిగా పనిచేయుచున్న సామ సవేందర్ రెడ్డి శుక్రవారం స్వెటర్లు బహుకరించారు.ఈ సందర్భంగా సవేందర్ రెడ్డి మాట్లాడుతూ నిరంతరం గ్రామ అభివృద్ధి కోసం శ్రమిస్తూ,విపరీతమైన చలిలో వణుకుతూ సేవలందిస్తున్న గ్రామ



పారిశుద్ధ్య కార్మికుల పరిస్థితులను అర్థం చేసుకొని సుమారు పదివేల రూపాయల విలువైన చలి వస్త్రాలను గ్రామపంచాయతీ కార్యాలయంలో అందజేసినట్లు వారు తెలిపారు. స్వెటర్లు అందజేసిన ఉపాధ్యాయుని కార్మికులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నకిరేకంటి శంభయ్య,పూజల కోటి,ఐంది చంద్రయ్య,యాస యుగేందర్ రెడ్డి,పారిశుద్ధ కార్మికులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన సర్పంచుకు సన్మానం

మునగాల డిసెంబర్ 19 ప్రజా జ్యోతి):

ఆకు పాముల గ్రామాన్ని అభివృద్ధి చేసే విధంగా సర్పంచ్ విలాస వసుంధర కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి కోరారు, శుక్రవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నూతనంగా ఎన్నికైన వసుంధర రమేష్ రాజును ఘనంగా శాలువాతో సత్కరించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో మండలంలోని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి తరఫున అత్యధిక మెజార్టీ సాధించిన వ్యక్తి అని కొని యాడారు, గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించి ప్రజాల సహకారంతో మరింత సేవలు అందించాలని రమేష్ రాజుకు సూచించారు, ఈ కార్యక్రమంలో కేశగాని వెంకటేశ్వర్లు, కేశ గాని నాగేశ్వరావు, మీసాల సురేష్, పచ్చిపాల బాలకృష్ణ, మాజీ ఎంపీటీసీలు జిల్లా వెంకటేశ్వర్లు, చింతల శీను, కాసాని నారాయణ పోలంపల్లి వెంకటేశ్వర్లు, సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



# తెలంగాణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఎం ఎల్సి ని కలిసిన ప్రభుత్వ విప్

### ఆలేరు ఎమ్ ఎల్ ఎ బీర్ల అయిలయ్య....

యాదగిరిగుట్ట డిసెంబర్19(ప్రజాజ్యోతి)

ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు (ఎంఎల్సీ) మహేష్ కుమార్ గౌడ్ ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య శుక్రవారం రోజు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ప్రసాదాన్ని ఆయనకు అందజేశార ు.ఇటీవల ఆలేరు నియోజకవర్గంలో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు గెలుచుకోవడంలో బీర్ల అయిలయ్య కీలక పాత్ర పోషించినందుకు, మహేష్ కుమార్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. అలాగే ఎల్లవేళలా పార్టీ కోసం నిరంతరం కృషి చేస్తున్న



ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ని ప్రత్యేకంగా అభినందించారు.కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# కౌంటింగ్ ఏజెంట్ పై దాడి

### 18 మంది పై బైండోవర్ కేసు నమోదు



ఎస్సై చలిగంటి నరేష్

గరిడేపల్లి,డిసెంబర్ 19(ప్రజా జ్యోతి):

గరిడేపల్లి మండలం అప్పన్నపేట గ్రామంలో స్థానిక ఎన్నికల కౌంటింగ్ ఏజెంట్ పై జరిగిన దాడి కేసులో 18 మంది పై బైండోవర్ కేసు నమోదు చేసినట్లు ఎస్సై చలిగంటి నరేష్ తెలిపారు.బుధవారం రోజు జరిగిన ఘర్షణలో ఎడవెల్లి చంద్రారెడ్డి అనే మాజీ సర్పంచ్ కౌంటింగ్ ఏజెంట్ గా ఉన్న సమయంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించగా బిఆర్ఎస్ పార్టీ ఓటమిని అంగీకరించలేక కౌంటింగ్ ఏజెంట్ గా ఉన్నటువంటి చంద్రారెడ్డిపై బిఆర్ఎస్ అభ్యర్థి కుటుంబ సభ్యులు,కొందరు స్థానిక మరియు స్థానికేతరులు అయినా అల్లరి మూకలను వెంటబెట్టుకొని కౌంటింగ్ హాల్ పై దాడి చేయడం జరిగింది.ఈ దాడిలో గాయపడిన ఎడవెల్లి చంద్రారెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పది మంది పై కేసు నమోదు చేసి అదేవిధంగా సోషల్ మీడియాలో వాట్సాప్ ఇన్‌స్టాగ్రామ్ లలో ఫేక్ న్యూస్ క్రియేట్ చేసిన మరికొంతమందిని మొత్తం 18 మందిని శుక్రవారం హుజూర్నగర్ ఆర్డీవో ముందు బైండోవర్ చేయడం జరిగిందని ఎస్సై నరేష్ తెలిపారు.

# రోజురోజుకు పెరుగుతున్న చలి

### రాత్రిళ్లు మరింత పెరిగిన చలి తీవ్రత
### చలి తీవ్రతో సాయంత్రం వేళల్లో రోడ్లు నిర్మానుష్యం

నాగార్జునసాగర్ డిసెంబర్ 19 ప్రజా జ్యోతి

నాగార్జునసాగర్ హిల్‌కాలనీ,పైలన్ కాలనీలతో పాటు పరిసర గ్రామాలలో గత కొన్ని రోజులుగా చలి తీవ్రత భారీగా పెరిగింది,నవంబర్ చివరి వారం నుంచి ఉష్ణోగ్రతలు భారీగా తగ్గడంతో పట్టణము గ్రామాలలో చలి తీవ్రత భారీగా పెరిగింది, పట్టణ ప్రజలు ,ముఖ్యంగా వృద్ధులు చిన్నపిల్లలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నార ు,ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోవడంతో ఉదయం,సాయంత్రం వేళల్లో







చలిగాలుల ప్రభావం అధికంగా ఉంటోంది.సూర్యుడు వచ్చినప్పటికీ,చలి తీవ్రత తగ్గకపోవడం వల్ల ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావడానికి సంకోచిస్తున్నారు. ఉదయం 9 గంటల వరకు కూడా రోడ్లపై జన సంచారం కనిపించడం లేదు,నిత్యావ సరాలు చలి నుంచి ఉపశమనం కోసం ప్రజలు స్వెటర్లు,దుప్పట్లు,మరియు వెచ్చని దుస్తులను ధరిస్తున్నారు.?ముఖ్యంగా వ్యవసాయ కూలీలు,రోజువారీ పనులు చేసుకునేవారు చలి ప్రభావం వల్ల వేకువ జామున పనులకు వెళ్లడానికి కష్టపడుతున్నారు.పలుచోట్ల,ప్రజలు చలి మంటలు వేసుకొని ఉపశమనం పొందుతున్నారు.వాతావరణ మార్పుల దృష్ట్యా,వైద్యులు శ్వాసకోశ సంబంధిత సమస్యలు,జలుబు,దగ్గు వంటి అనారోగ్యాల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని,వెచ్చని ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని సూచిస్తున్నారు.?

**చలి తీవ్రత ఎక్కువగా ఉంది .. మేరావత్ బుజ్జి రైతు,**





రోజురోజుకు చలి తీవ్రత పెరగడం వల్ల ఉదయం లేవాలంటేనే ఇబ్బందిగా ఉంటుంది చలి తీవ్రత ఎక్కువగా ఉండటం వల్ల ఉదయాన్నే పొలం పనికి వెళ్లాలన్న కొంత సమయం తీసుకోవాల్సి వస్తుంది,చలి తీవ్రత అధికంగా ఉండడం వలన చిన్నారులు వృద్ధులు ఇళ్లలో నుంచి బయటికి రావట్లేదు, ఉదయాన్నే పొలం పని చేసుకోవడానికి వెళ్లేటప్పుడు చాలా సమయం తీసుకోవాల్సి వస్తుంది,గతంలో కన్నా ఈ ఏడాది చలి తీవ్రత అధికంగా ఉన్నట్లు అనిపిస్తుంది.

**ఉదయాన్నే వాకింగ్ కు ఇబ్బందిగా ఉంది**

**స్థానికుడు యం వెంకటేశ్వర్లు**



పట్టణంలో చలి తీవ్రత ఎక్కువ ఉండడం వల్ల ఉదయాన్నే వాకింగ్ చేయటానికి కొంత ఇబ్బందికరంగా ఉంది,గతం కంటే ఈ ఏడాది చలి తీవ్రత ఎక్కువగా ఉండడంతో ఉదయాన్నే లేచి వాకింగ్ చేయటానికి ఆటంకం కలుగుతుంది.

# ఐదేళ్లుగా మూతబడిన ప్రభుత్వ పాఠశాల పునః ప్రారంభం

మిర్యాలగూడ, డిసెంబర్ 19,( ప్రజాజ్యోతి ):

మిర్యాలగూడ మండలంలోని ఉట్లపల్లి గ్రామంలో హరిజనవాడ ప్రాథమిక పాఠశాలను శుక్రవారం అధికారులు పునః ప్రారంభించారు. గత ఐదేళ్లుగా విద్యార్థులు లేక ఈ పాఠశాల మూతబడి ఉంది. కాగా మండల విద్యాధికారి చొరవ తీసుకొని గ్రామస్తులకు అవగాహన కల్పించడంతో ఎనిమిది మంది ప్రీ ప్రైమరీ విద్యార్థులతో తరగతి గదులను శుక్రవారం ఎంపీడీవో శేషగిరి శర్మ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ లావూరి బాలు నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం గ్రామస్తులు సహకారం అందించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో సకల సౌకర్యాలతో పాటు ఉచితంగా



పుస్తకాలు మధ్యాహ్న భోజనం, యూనిఫారం లు అందజేయబడతాయని అన్నారు. మంచి నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులచే బోధన అందించబడుతుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని గ్రామస్తులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు మంగ్యా నాయక్, హెడ్మాస్టర్ సలీమా, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# తీరనున్న డంపింగ్ యార్డ్ ఇక్కట్లు





## చెత్తను రీసైక్లింగ్ చేసేందుకు ప్రైవేట్ సంస్థతో ఒప్పందం

### డంపింగ్ యార్డ్ ను పరిశీలించిన ఎమ్మెల్యే బి ఎల్ ఆర్, సంస్థ ప్రతినిధులు

**మిర్యాలగూడ, డిసెంబర్ 19,( ప్రజాజ్యోతి ):**

సంవత్సరాలుగా పేరుకుపోయిన చెత్త, దాని నుండి వెలువడే దుర్గంధం, కాలుష్యంతో అల్లాడుతున్న చుట్టుపక్కల గ్రామాల ప్రజల ఇక్కట్లు తీర్చేందుకు స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ ) చర్యలకు సిద్ధమయ్యారు. చెత్తను రీసైక్లింగ్ చేసేందుకు ప్రైవేట్ సంస్థ ప్రతినిధులతో చర్చలు చేపట్టారు. శుక్రవారం సంస్థ ప్రతినిధులతో కలిసి మిర్యాలగూడ మండలంలోని రామ్ నగర్ డంపింగ్ యార్డును పరిశీలించారు. మిర్యాలగూడ పట్టణంలోని చెత్తనంతా పోగేసేందుకు దశాబ్ద కాలం కిందట రామ్ నగర్ వద్ద డంపింగ్ యార్డ్ ను ఏర్పాటు చేశారు. చెత్తను ఎప్పటికప్పుడు రీసైకిలింగ్ చేయాల్సి ఉండగా అది జరగకపోవడంతో, టన్నుల కొద్ది చెత్త పెద్ద ఎత్తున పేరుకుపోయింది. దాని నుండి విపరీతమైన దుర్గంధం వెలబడుతుండటంతో రాంనగర్ బంధం, గూడూరు, బాదలాపురం, తదితర గ్రామాల ప్రజలు కాలుష్యంతో సతమతమై కొన్ని సంవత్సరాలుగా ఆందోళన చేస్తున్నారు. ఎట్టకేలకు ఎమ్మెల్యే బిఎల్ఆర్ చొరవ చూపి, ఆ సమస్యకు చెక్ పెట్టేందుకు డంపింగ్ యార్డ్ లోని చెత్తను రీసైకిల్ చేసి అక్కడి నుండి తొలగించేందుకు ఓ ప్రైవేట్ సంస్థతో చర్చలు జరిపారు. వారు సానుకూలత వ్యక్తం చేయడంతో, సంస్థ ప్రతినిధులతో కలిసి డంపింగ్ యార్డ్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అతి త్వరలోనే డంపింగ్ యార్డ్ నుండి చెత్తను తొలగించి పట్టణ, చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు కాలుష్యం, దుర్గంధం బాధను తొలగించడం జరుగుతుందని తెలియజేశారు. ఇప్పటికైనా సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే ముందుకు రావడంపై పరిసర గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, మున్సిపల్ డి ఇ వెంకన్న,శ్వేత, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర స్థాయి పాటల పోటీలు

సూర్యాపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 19(ప్రజాజ్యోతి):గాన గంధర్వ పద్మశ్రీ ఘంటసాల వెంకటేశ్వర రావు 103వ జయంతి సందర్భంగా జ్ఞాన సరస్వతి కళా వేదిక బుర్రి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జిల్లా బాల భవన్ ఆవరణలో రాష్ట్ర స్థాయి పాటల పోటీలను నిర్వహించారు.




ముఖ్య అతిథులుగా డాక్టర్ రామ్మూర్తి యాదవ్, భూపతి రాములు, జైలర్ సుధాకర్ రెడ్డి,చిన్న శ్రీరాములు, డాక్టర్ రంగారెడ్డి హమీద్ ఖాన్,నన్నెపంగు సైదులు,మేడి వర ప్రసాద్, పోతురాజ్,జిల్లా బాల భవన్ సూపరింటెండెంట్ బండి రాధ క్రిష్ణ పాల్గొని ఘంటసాల చిత్ర పటానికి పూల మాల వేసి కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దాదాపు 50 మంది కళాకారులు పాల్గొని పాటలు పాడారు.ఈ సందర్భాన్ని డాక్టర్ రామ్మూర్తి మాట్లాడుతూ సూర్యాపేట కళలకు పుట్టినిల్లు అని, ఎందరో కళాకారులుగా ఎదిగారని అన్నారు.సూర్యాపేటకు వారి ప్రతిభతో వన్నె తెచ్చారని జ్ఞాపకం చేశారు.జీవితంలో ఎంతో ఒత్తిడిలు ఉన్నా కళల వల్ల ప్రతి ఒక్కరూ సేద తీరుతారని,ఏదో ఒక కళలో రాణించడం లేదా ఆసక్తి కనబరచడం ద్వారా ఆరోగ్యానికి మేలు జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమాలకు దాతగా నిలుస్తూ ప్రోత్సహిస్తూ మరో త్యాగరాయ కళా కేంద్రంలా,రవీంద్ర భారతిలా పర్మినెంట్ గా ఒక వేదికను ఏర్పాటు చేసి కళారంగాలను ప్రోత్సహిస్తూ కళాకారులకు చేయుతనివ్వాలని, అపుడే పేటలో కళలు విరాజిల్లుతాయని అన్నారు.ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్న జూనియర్ ఘంటసాలగా పేరుగాంచిన బుర్రి వెంకటేశ్వర్లుకు అభినందనలు తెలిపారు.అనంతరం విజేతలైన వారిలో మొదటి ప్రథమ బహుమతి జీవి రమణ రెడ్డి, ద్వితీయ బహుమతి కె.సరస్వతి, తృతీయ బహుమతి గేరపాటి రాజ్ కుమార్, కన్సొలేషన్ యాశారపు నవీక్ నందన్,వెంకటేశ్వర్లుకు పారితోషికం, షీల్డ్, సర్టిఫికెట్ లు, పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ప్రోత్సాహక బహుమతి షీల్డ్ సర్టిఫికెట్లు అందజేశారు.

## వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్ లెజెండ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**హుజూర్ నగర్, డిసెంబర్ 19 (ప్రజా జ్యోతి):**

వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్ లెజెండ్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని మెయిన్ రోడ్ వద్ద 450 మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు కరాలపాటి పాపారావు, ప్రధాన కార్యదర్శి వీరవల్లి వెంకటేశ్వర్లు, కోశాధికారి ఉప్పల వెంకటేశ్వర్లు, వాసవి వనిత క్లబ్ లెజెండ్ అధ్యక్షురాలు పోలిశెట్టి ఝాన్సీ రాణి, వెంకటేశ్వర్లు, కోశాధికారి కొండా లీల, రమేష్, జెడ్ సి ఉప్పల రామ నరేష్, మా శెట్టి అనంత



రాములు, పేరూరి అశోక్, సింగిరి కొండ శ్రీనివాసరావు, దాస నాగేశ్వరరావు, పెండ్యాల నాని, ఉప్పలంచు సతీష్, చేపూరి అనంత రాములు, స్వామి అత్తులూరి నరసింహారావు, కాలంగి నరసింహారావు, వరగాని శ్రీనివాసరావు, కామిశెట్టి శేఖర్, గెల్లా కొండలరావు, గెల్లి పురుషోత్తం, కరాలపాటి ఈశ్వరమ్మ, ఆరేటి వెంకటలక్ష్మి, రాజేశ్వరి, పెనుగొండ రాజ్యలక్ష్మి, మౌనిక పాల్గొన్నారు.

## సోమారిగూడెం ఘర్షణలో పోలీసుల అత్యుత్సాహాన్ని తీవ్రంగా ఖండించిన: బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే

**నిడమనూరు ,డిసెంబర్ 19(ప్రజాజ్యోతి)**

:నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని నిడమనూరు మండలం సోమవారి గూడెంలో సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా జరిగిన ఘర్షణ నేపథ్యంలో పోలీసుల అత్యుత్సాహాన్ని తీవ్రంగా ఖండించారు .బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ మాట్లాడుతూ సోమవారిగూడెంలో గ్రామంలో గురువారం డిసెంబర్ 14 పోలింగ్ రోజు జరిగిన ఘటనను దృష్టిలో పెట్టుకొని గ్రామంలో పోలీసులు గ్రామస్థులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు.బిఆర్ఎస్ పార్టీకి చెందిన కార్యకర్తలను, మహిళలు వృద్ధులు అని కూడా చూడకుండా విచక్షణారహితంగా లాఠీలకు పని చెప్పడంతో పోలీసుల దాడిలో గాయాల పాలైన గ్రామస్థులను పరామర్శించడంతో పాటు వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.బిఆర్ఎస్ పార్టీ తరపున వార్డు మెంబర్ గెలిచిన సర్వయ్యను ఘర్షణ జరిగిన సమయంలో సంఘటన స్థలంలో లేకపోయినప్పటికీ ఉప సర్పంచ్ ఎన్నికను బిఆర్ఎస్ పార్టీకి దక్కకుండా చేయాలనే దురుద్దేశంతో అధికార పార్టీ ఒత్తిడి మేరకు పోలీసులు సర్వయ్యను కేసులో ఇరికించడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. ఇదే విధంగా అధికార పార్టీ నాయకులు పోలీసులను అడ్డం పెట్టుకొని బిఆర్ఎస్ పార్టీని నామరూపాలు లేకుండా చేయాలనే



దురుద్దేశంతో వ్యవహరిస్తున్నారని ఇదే ధోరణి కొనసాగితే అధికార పార్టీకి వత్తాసు పలికే అధికారులపై చట్టపరంగా చర్యలు తీసుకునే విధంగా కోర్టుని ఆశ్రయిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అనుముల మండల పార్టీ అధ్యక్షులు కురాకుల వెంకటేశ్వర్లు,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాం ఆంజనేయులు, మాజీ ఎంపిటిసి బత్తుల నరేందర్, పాక్స్ డైరెక్టర్ కేశబోయిన జానయ్య గౌడ్,మాజీ దేవాలయం చైర్మన్ దరిబు లింగప్ప, హాలియా పట్టణం అధ్యక్షుడు వడ్డే సతీష్ రెడ్డి, నవీన్, తదితరులు పాల్గొన్నారు.



# చిల్లాపురం బిఆర్ఎస్ సర్పంచ్ కారుపై కాంగ్రెస్ కార్యకర్తల రాళ్ల దాడి

**ధ్వంసం అయిన కారు అద్దాలు**

**ప్రాణాలతో తప్పించుకున్న సర్పంచ్ అనుచరులు**

**విలేకరులతో బిఆర్ఎస్ నూతన సర్పంచ్ మేకల రామ్ నరసింహ ఆరోపణ**

**సంస్థాన్ నారాయణపురం,**






డిసెంబర్ 19, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండలం చిల్లాపురం గ్రామ పంచాయతీ బిఆర్ఎస్ పార్టీ నుంచి సర్పంచ్ గా ఎన్నికైన తన కారుపై సర్పంచ్ గా ఓడిపోయిన కాంగ్రెస్ కార్యకర్తలు రాళ్లతో దాడి చేసి హత్యయత్నం చేసినట్లు బిఆర్ఎస్ నూతన సర్పంచ్ మేకల రామ్ నర్సింహ ఆరోపించారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా పోటీ చేశానని ప్రజలు తనను సర్పంచ్ గా ఎన్నుకున్నారని తెలిపారు. తన గెలుపును జీర్ణించుకోలేని ఓడిపోయిన కాంగ్రెస్ కార్యకర్తలు ఎన్నికల ఫలితాలు వచ్చిన మరుసటి రోజు తన కారుపై రాళ్లతో దాడి చేసి ధ్వంసం చేశారని తెలిపారు. ఆ సమయంలో కారులో తన అనుచరులు ఉన్నారని వారు తప్పించుకున్నారన్నారు. కారులో తానుంటే చంపాలనే దాడి చేశారని ఆరోపించారు. అనంతరం రాత్రివేళ తన ఇంటి పై మరోమారు దాడి చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యబద్ధంగా గ్రామ సర్పంచిగా ప్రజలు ఎన్నుకున్న తనను కాంగ్రెస్ కార్యకర్తలు చంపాలనే ప్రయత్నంలో ఉన్నారని ధ్వజమెత్తారు. శుక్రవారం బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో కలిసి వచ్చి సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో దరఖాస్తు చేసినట్లు వివరించారు. తనపై హత్యాయత్నం చేసి తన కారును ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రామ్ నరసింహ పోలీసులను కోరారు.

# నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్ లను అభినందించిన మాజీ ఎమ్మెల్యే నోముల భగత్





నిడమానూరు, డిసెంబర్ 19(ప్రజాజ్యోతి)నిడమానూరు మండలం ఊట్కూర్ గ్రామ పంచాయతీ బిఆర్ఎస్ సర్పంచ్ గా ఎన్నికైన కురుమేటి వసుమతి నరసింహ, ఉప సర్పంచ్ బుచ్యల నాగార్జున ,వార్డు మెంబర్లను నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనుముల మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాం ఆంజనేయులు,మేరెడ్డి సత్యనారాయణ రెడ్డి, మాజీ ఎంపిటీసీ బత్తుల నరేందర్, మాజీ సర్పంచ్ కొండా జానయ్య,పాక్స్ డైరెక్టర్ కేశబోయినా జానయ్య గౌడ్,మాజీ దేవాలయం చైర్మన్ దరిబు లింగప్ప, గ్రామ శాఖ అధ్యక్షులు బొల్లెపల్లి వెంకటేశం, నర్సింగ్ నర్సింహా, నర్సింగ్ రవి, మాజీ మార్కెట్ డైరెక్టర్ నర్సింగ్ లచ్చయ్య, వార్డు మెంబర్లు చింతపల్లి నవీన్,బషీపాక రూప విజయ్, నర్సింగ్ మమత మహేష్, ఉప్పరి ఓం కారం,గ్రామ సీనియర్ నాయకులు బాషీపాక శ్రీను, బత్తిని పాపయ్య, బోల్లేపల్లి రామయ్య, నర్సింగ్ నరేష్,నర్సింగ్ సురేష్,నవీన్, పాల్గొన్నారు.

# క్రీడా పోటీలకు గురుకుల విద్యార్థులు ఎంపిక

**నాగార్జునసాగర్ డిసెంబర్ 19 ప్రజా జ్యోతి**



సౌత్ జోన్ విశ్వవిద్యాలయ ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికైన నాగార్జునసాగర్ బీసీ గురుకుల డిగ్రీ కళాశాల విద్యార్థులు,సాయి గణేష్,అఖిల్,శుక్రవారం నాగార్జునసాగర్ బిసి డిగ్రీ గురుకుల కళాశాల యాజమాన్యం అధ్యాపకులు తెలిపిన వివరాల ప్రకారం ఈ ఎంపికల ద్వారా వారు తెలంగాణ రాష్ట్రం తరఫున త్వరలో గచ్చిబౌలి,హైదరాబాద్‌లో నిర్వహించనున్న జాతీయ జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నారు పోటీల తేదీల వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థులు జాతీయ స్థాయికి ఎంపిక కావడం విశేషమని,ఇది యువతకు స్ఫూర్తినిస్తుందని కళాశాల అధ్యాపక వర్గం పేర్కొంది.చదువుతో పాటు క్రీడల్లోనూ నైపుణ్యం సాధించేందుకు కళాశాల అందిస్తున్న ప్రోత్సాహమే ఈ విజయానికి కారణమని వారు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు,విద్యార్థులు సాయి గణేష్, అఖిల్‌లను అభినందిస్తూ,జాతీయ స్థాయిలోనూ ఉత్తమ ప్రతిభ కనబర్చి గురుకుల కళాశాలకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు.

# జాతీయ మెగా లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి

**–సర్కిల్ ఇన్స్పెక్టర్ చరమంద రాజు**



హుజూర్ నగర్, డిసెంబర్ 19 (ప్రజా జ్యోతి): ఈ నెల 21 వ తేదీన జరగనున్న జాతీయ మెగా లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని హుజూర్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చరమంద రాజు అన్నారు. శుక్రవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ మెగా లోక్ అదాలత్ ద్వారా త్వరితగతిన, ఇరువైపుల సమ్మతితో సమస్యలను పరిష్కరించుకునే అవకాశం అందుబాటులో ఉందని తెలిపారు. రాజీ చేసుకునే అవకాశమున్న వివిధ రకాల కేసులు క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదాలు, ఆస్తి విభజన కేసులు, వైవాహిక జీవితం, కుటుంబ సమస్యలకు సంబంధించిన కేసులు, డ్రంకన్ డ్రైవ్, మోటారు వాహన చట్ట ఉల్లంఘనలు, చెక్ బౌన్స్ కేసులు, బ్యాంకు రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం మొదలగు కేసులు పరిష్కరించుకోవచ్చు అని వివరించారు. కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని వృథా చేసుకోవద్దని అన్నారు. న్యాయశాఖ అందిస్తున్న ఈ అవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని సూచించారు.

# ప్రపంచకప్ విన్నర్‌ను పట్టించుకోని ప్రభుత్వం

భారత మహిళా క్రికెటర్, హైదరాబాద్ పేస్ ఆల్‌రౌండర్ అరుంధతి రెడ్డికి రేవంత్ సర్కార్ మొండి చెయ్యి చూపించింది. క్రీడాకారులను గౌరవించుకోవడం తమ ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని గొప్పలు చెప్పుకునే రేవంత్ సర్కార్.. మహిళా ప్రపంచకప్ విజేత అయిన అరుంధతి రెడ్డిని మాత్రం పట్టించుకోలేదు. విశ్వవిజేతగా నిలిచిన భారత మహిళల క్రికెట్ జట్టులో సభ్యురాలిగా ఉన్న అరుంధతి రెడ్డి.. గురువారం రాత్రి హైదరాబాద్ నగరానికి చేరుకుంది.ప్రభుత్వం నుంచి ఆమెకు తెలంగాణ స్పోర్ట్ అథారిటీ ఛైర్మన్ శివసేన రెడ్డి ఒక్కరే స్వాగతం పలకగా.. మంత్రులు ఎవరూ వెళ్లలేదు. అవినీతి, కేసుల్లో కూరుకుపోయిన హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్(హెచ్‌సీఏ)ప్రతినిధులు కూడా ఎవరూ స్వాగతం పలకలేదు. ప్రభుత్వం నుంచి ఆమెకు ఎలాంటి సన్మాన కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేయలేదు. శుక్రవారం మాత్రం తెలంగాణ క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి తన కార్యాలయంలో అరుంధతి రెడ్డిని సన్మానించారు. ఎలాంటి క్యాష్ ప్రైజ్, బహుమతులు ప్రకటించలేదు.జూబ్లిహిల్స్ ఎన్నికల ప్రచారంలో బిజీగా ఉన్న సీఎం రేవంత్ రెడ్డి.. అరుంధతి రెడ్డి విజయాన్ని పట్టించుకోలేదు. ఇతర మంత్రులు కూడా ఆమె విజయాన్ని గుర్తించలేదు. సీఎం దృష్టికి తీసుకెళ్లాల్సిన అధికారులకు కూడా ఎలాంటి సోయి లేకుండా పోయింది. గతంలో భారత పురుషుల టీ20 ప్రపంచకప్ 2025లో సభ్యుడిగా ఉన్న మహమ్మద్ సిరాజ్‌ను ఘనంగా సన్మానించిన రేవంత్ సర్కార్.. డీఎస్పీ ఉద్యోగంతో పాటు రూ. 600 గజాల ఇంటి స్థలం ఇచ్చింది. ఆసియా కప్ 2025 గెలిచిన తర్వాత నగరానికి వచ్చిన తిలక్ వర్మకు కాంగ్రెస్ సర్కార్ ఘనంగా స్వాతం పలికింది. బహుమతులు ప్రకటించకపోయినా.. సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా తిలక్ వర్మను ఘనంగా సన్మానించారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు కాంగ్రెస్ సర్కార్ ఎప్పుడూ ముందుంటుందని, ఇంటర్ చదివిన సిరాజ్‌కు గ్రూప్-1 ఉద్యోగం ఇచ్చామని గొప్పలు చెప్పుకున్న రేవంత్ రెడ్డి.. తమ సామాజిక వర్గానికే చెందిన అరుంధతి రెడ్డిని పట్టించుకోకపోవడం క్రీడా అభిమానులను ఆశ్చర్యపరించింది.పక్క రాష్ట్రం ఏపీలో మాత్రం వరల్డ్ కప్ ఛాంపియన్ శ్రీ చరణికి స్వాగతం పలికేందుకు మంత్రులు అంతా విమానాశ్రయానికి వచ్చారు. శ్రీ చరణితో పాటు మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్‌ను కూడా విజయవాడకు రప్పించారు. భారీ ర్యాలీతో నేరుగా సీఎం చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ దగ్గరకు తీసుకొచ్చారు. శ్రీ చరణి విజయానికి ఫిదా అయిన చంద్ర బాబు రూ. 2.5 కోట్ల భారీ క్యాష్ ప్రైజ్‌తో పాటు కడపలో 1000 గజాల ఇంటి స్థలం, గ్రూప్-1 ఉద్యోగం ఇస్తామని ప్రకటించారు.అరుంధతి రెడ్డికి మాత్రం రేవంత్ సర్కార్ మొండి చెయ్యి చూపించింది. బహుమతి దేవుడెరుగు.. ఆమెకు సీఎం రేవంత్ రెడ్డితో కనీసం సన్మానం కూడా చేయించలేదు.

# చిల్పకుంట్లలో కర్ణాటక రాజకీయాలు

**గ్రామంలో సీపీ(ఐ)ఎం సర్పంచ్**

**బీఆర్ఎస్, కాంగ్రెస్, సీపీఐ(ఎంఎల్) కూటమి**

**స్వల్ప మెజారిటీతో సీపీ(ఐ)ఎం అభ్యర్థి విజయం**

**ఉపసర్పంచ్ ఎన్నికలో జాప్యం**

**నేనంటే నేను అంటూ ముగ్గురి మధ్యలో పోటీ**

**పదవి దక్కకుంటే పార్టీ మారుతానంటూ బెదిరింపులు...?**

**వార్డు సభ్యులను బుజ్జగించిన పార్టీ నాయకత్వం**

**ఇద్దరు వ్యక్తులకు పంచిన పదవి**

**మొదటి రెండు ఏళ్లు ఒకరు.. తర్వాత మూడేళ్లు ఇంకొకరు**

**గ్రామంలో కర్ణాటక రాజకీయాలు అమలు**

**నూతనకల్, డిసెంబర్ 19 ప్రజాజ్యోతి :**

పదవుల కోసం పాట్లు.. కుర్చీ కోసం వెన్ను పోట్లు.. అలుగుడు.. బుజ్జగింపులు.. ఇలా ఎన్నో చిత్రాలు గ్రామాలలో.. తాజాగా జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలోనూ అదే జరిగింది.. హమ్మయ్యా.. సర్పంచ్ ఎన్నికలు అయిపోయాయి.. సర్పంచ్ పదవి గెలిచాము కదా అని సంతోష పడిన గ్రామాలలో ఉపసర్పంచ్ పదవి అదినాయకత్వానికి ముచ్చెమటలు పట్టించింది అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.. సూర్యాపేట జిల్లా నూతనకల్ మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామంలోనూ అదే జరిగింది.. ఉపసర్పంచ్ ని ఎన్నుకునే విషయంలో తలకు మించిన భారం ఎత్తుకున్నట్టు అయింది గ్రామంలోని సీపీ(ఐ)ఎం నాయకులకు.. గత ప్రభుత్వం పంచాయతీరాజ్ చట్టంలో సర్పంచ్, ఉప సర్పంచ్ లకు కలిపి జాయింట్ చెక్ పవర్ ఇవ్వడంతో ఉపసర్పంచ్ పదవికి విపరీతమైన డిమాండ్ పెరిగింది. దీంతో నాకంటే నాకు అంటూ వార్డు సభ్యులుగా గెలిచిన వారిలో ఆశవాహులు కూడా పెరిగిపోయారు.. దీంతో ఎవ్వరికి పదవి ఇవ్వాలో తెలియని అయోమయంలో పార్టీ నాయకత్వం ఉక్కిరి బిక్కిరి అయింది అనడంలో ఎలాంటి అనుమానాలు అవసరం లేదు.. చివరిగా ఒకరిని ఎన్నుకున్నప్పటికి పార్టీలో చిలికలు వచ్చాయి అనడంలోనూ, పార్టీ నాయకులలో అసంతృప్తి పెరిగింది అనుడంలోనూ అనుమానాలు అక్కరలేదు..

**స్వల్ప మెజారిటీ...**

గ్రామంలో సర్పంచ్ ఎన్నిక మొదటి దశలో ముగిసింది.. బీఆర్ఎస్, కాంగ్రెస్, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసి మూడు పార్టీలు కూటమిగా ఏర్పడి కాంగ్రెస్ అభ్యర్థిని బలపరిచాయి.. మొదటి నుండి గ్రామంలో బలంగా ఉన్న సీపీ(ఐ)ఎం పార్టీ బలపర్చిన అభ్యర్థి సర్పంచ్ గా ఎన్నికయ్యారు.. అయితే అసలు పంచాయితీ అంత అక్కడే మొదలైంది.. ఈ సారి ఎలాగైనా సర్పంచ్ ఎన్నికలో విజయం మాదే.. భారీ మెజారిటీతో విజయం సాధించడం పక్కా అనుకున్న సీపీఐ(ఎం).. స్వల్పమెజారిటీకే పరిమితం అయ్యింది.. యాబై ఓట్ల పైచిలుకు మెజారిటీతో మాత్రమే విజయం సాధించింది.. విజయం అయితె దక్కింది కానీ పార్టీ నాయకులకు భయం పట్టుకుంది అనడంలోనే ఎలాంటి సందేహం లేదు.. తర్వాత జరగబోయే ఎంపీటీసీ ఎన్నికలో గ్రామంలో తమ ఓటు బ్యాంకుకు గండి పడుతుందా అనే భయం లేకపోలేదు.. చాప కింద నీరులా ఓట్లు జారిపోతున్నాయా...? సైలెంట్ ఓటింగ్ జరిగిందా...? అంటే అవుననే చెప్పాలి.. తాజాగా జరిగిన ఎన్నికల ఫలితాలలో అదే కళ్లకు కట్టినట్టుగా కనిపిస్తోంది..

**ఓటింగ్ ఎక్కడ తగ్గింది...?**

వార్డు సభ్యులు పెరిగినప్పటికి ఓటింగ్ ఎక్కడ తగ్గింది అని ఆలోచిస్తే.. అది అంతు చిక్కని ప్రశ్నగా మారింది అంటున్నారు పార్టీ పెద్ద నాయకులు.. ఇంకొందరు పార్టీలో పెద్ద మనిషిగా ఛలామని అవుతున్న ఓ నాయకుని కుటుంబం సభ్యులే ఓటు హక్కును వినియోగించుకోలేదు అనే గుసగుసలు వినిపిస్తున్నాయి.. గుసగుసలే కాదు అది నిజమే అంటున్నారు సొంత పార్టీ కార్యకర్తలు.. పార్టీలో పెద్ద తలకయాల కుటుంబాల నుండే ఓట్లు పడనప్పుడు పార్టీలో మెజారిటీ ఎలా వస్తుందని ప్రశ్నలు లేకపోలేదు.. కొన్ని వార్డులలో వార్డు సభ్యులకు పార్టీ ఓట్లు గంప గుత్తగా పడ్డప్పటికీ.. సర్పంచ్ దగ్గరకు వచ్చే సరికి ఓటు క్రాసింగ్ జరిగిందా అంటే అవుననే చెప్పాలి.. సీపీ(ఐ)ఎం అభ్యర్దులు గెలుపొందిన వార్డుల మెజారిటీ పరంగా చూస్తే అందాదగా ఎంత లేదు అన్నా 250 ఓట్ల మెజారిటీతో గెలవాల్సి ఉంది.. కానీ కేవలం 50 ఓట్ల మెజారిటీతో సరిపెట్టుకుంది అంటే ఆ తప్పిదం ఎక్కడ జరిగిందనే దానిపై పార్టీ నాయకత్వం ఎంతైనా ఆలోచన చేయాల్సి ఉంది అంటున్నారు పార్టీ నాయకులు..

**ఉపసర్పంచ్ పదవికి పోటీ..**

వర్గపోరుతో అవాంఛనీయ వాతారణంలో ఎన్నికలు జరిగే గ్రామం అది.. అలాంటి గ్రామంలో ప్రశాంతంగా ఎన్నికలు జరగడంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు.. సర్పంచ్ అభ్యర్థులు సైతం తమ అదృష్టాలను ఓటర్లపై భారం వేసి బరిలోకి దిగారు.. ఎన్నికలలో గెలుపు ఓటములు సహజం.. గెలిచినవారు ఆనందంతో సంబరాలు చేసుకుంటే.. ఓడినవారు ఓటమికి గల కారణాలు వెతికే అంచనాలలో మునిగిపోయారు.. ఒక్క మాటలో చెప్పాలంటే ఓడిన అభ్యర్థికంటే గెలిచిన అభ్యర్థికే తలభారం ఎక్కువ అనడంలో ఎలాంటి డౌట్ లేదు.. ఉపసర్పంచ్ ని ఎన్నుకోవడంలో గ్రామ పార్టీ నాయకత్వం వార్డు సభ్యులను బుజ్జగించడంలో చెమటలు తీసిందనే గుసగుసలు జోరుగా వినిపిస్తున్నాయి... పార్టీ గెలిస్తే నేనే ఉపసర్పంచ్ అంటూ ఎవ్వరికి వారు మనసులో ఆశలు పెంచుకోని




సిద్దంగా ఉన్నారు.. కేవలం ఉపసర్పంచ్ పదవి కోసమే ప్రత్యక్ష రాజకీయాలలోకి వచ్చి వార్డు సభ్యులుగా పోటీ చేసిన వారు కూడా లేకపోలేదు.. ఉపసర్పంచ్ పదవి దక్కాలంటే ఎలాగైనా వార్డు గెలవాలి అనే పట్టుదలతో రేయి పగలు కంటి మీద కునుకు వేయకుండా కష్ట పడ్డారు.. విజయం సాధించారు కూడా.. అంతా ఆశావాహులే ఉండటంలో ఉపసర్పంచ్ పదవికి డిమాండ్ పెరిగింది.. చిన్నతనం నుండి పార్టీలోనే పని చేస్తున్నాను అంటూ ఒకరు.. పార్టీ కోసం మా కుటుంబం చాలా కాలంగా పని చేస్తుంది అని ఇంకోకరు.. యువతకు ఉపసర్పంచ్ పదవి ఇవ్వాల్సిందే అని మరొకరు.. ఎవరికి వారు కుర్చీ కోసం కుస్తీలు పట్టిన వారే.. దీంతో బుజ్జగింపుల రాజకీయం జోరుగా నడిచింది.. చివరకు ఒకరికి ఉపసర్పంచ్ పదవి కట్టబెట్టారు.. దీంతో మిగిలిన వారు వర్గాలుగా విడిపోయారు అనడంలోనూ అనుమానాలు అవసరం లేదు..

**ఎవరికి వారే.. ఎమునా తీరే...!**

పదవి దక్కక పోవడంతో పార్టీలో చీలికలు పెరిగాయా అంటే అవుననే చెప్పాలి.. ఉపసర్పంచ్ పదవి మీద కోటి ఆశలు పెంచుకున్న ఓ సీనియర్ నాయకుడు రెండు సార్లు వార్డు సభ్యుడిగా గెలిచాడు.. గత ఎన్నికలో గెలిచినప్పటికీ తమ ప్రత్యర్థి సర్పంచ్ కావడంతో తనకు ఉపసర్పంచ్ పదవి ఓ అయిదేళ్లు దూరం అయ్యింది.. ప్రస్తుతం తమ పార్టీ అభ్యర్ది సర్పంచ్ అవ్వడం.. దానికి తోడు వార్డు సభ్యుల మెజారీటీ ఉండటంతో ఈ సారి తమకే ఉపసర్పంచ్ పదవి దక్కుతుందనే ఆశతో ఉన్న వ్యక్తిని కాదని ఇంకొకరిని కుర్చీల కూర్చోబెట్టింది గ్రామంలోని పార్టీ అదినాయకత్వం.. దీంతో పెంచుకున్న ఆశల మీద నీళ్లు చల్లినట్టు అయింది.. నాయకత్వంపై ఆగ్రహంతో ఆ వ్యక్తి పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉండాలి అనుకుంటున్నట్టు గ్రామంలో గుసగుసలు వినిపిస్తున్నాయి.. అదే జరిగితే.. గ్రామంలో పార్టీ పలస బారుతుందా అంటే అవుననే చెప్పాలి.. మరో వైపు గ్రామంలో యువత సైతం అసంతృప్తితో ఉన్నదనడంలోనూ ఎలాంటి సందేహం లేదు... యువతలో ఒకరికి ఉపసర్పంచ్ పదవి దక్కుతుందనే నమ్మకంతో గ్రామంలో యువత శాయాశక్తులా కష్ట పడ్డారు.. వారు ఊహించినట్టుగా యువనాయకులను ప్రోత్సహించకపోవడంతో యువత సైతం సైలెంట్ మోడ్ లోకి వెళ్లిందా..? అంటే అవుననే చెప్పాలి.. దీంతో ఎవరికి వారే.. ఎమునా తీరే అన్న చందంగా గ్రామంలో పార్టీ పరిస్థితి మారిందనే గుసగుసలు లేకపోలేదు..

**గ్రామంలో కర్ణాటక రాజకీయాలు అమలు...**

కర్ణాటకా రాజకీయాలలో సీఎం పదవిని చెరిసగం పంచుకున్న సూత్రాన్ని గ్రామంలో ఉపసర్పంచ్ పదవి విషయంలో అమలు చేశారు.. పదవి మీద ఆశలు పెట్టుకున్న ఇద్దరు వ్యక్తులకు పంచింది పార్టీ నాయకత్వం.. మొదటి రెండు సంవత్సరాలు ఒకరు.. తర్వాత మూడు సంవత్సరాలు ఇంకొకరికి అన్నట్టు వాటాలు పంచారు.. దీంతో గ్రామంలోనూ కర్ణాటక రాజకీయాలు అమలు అవుతున్నాయి అంటూ బహిరంగంగానే చర్చలు జరుగుతున్నాయి.. అయినప్పటికి మొదటి విడత నేనే ఉంటాను అంటే నేను ఉంటాను అంటూ వారిలో వారికే విభేదాలు రాకపోలేదు.. ఎలాగైతేనేం ఏదో ఒక విడతలో ఉపసర్పంచ్ అని పిలిపించుకుంటాం కదా అనే ఆలోచన మనసులో ఉన్నప్పటికీ.. రెండేళ్ల తర్వాత ఉపసర్పంచ్ గా ఉన్న వ్యక్తి రాజీనామా చేస్తాడా..? లేకుంటే మొండి చేయి చూపిస్తాడా..? తనకు అవకాశం దక్కుతుందా..? అనే అనుమానం మరో సభ్యుడికి లేకపోలేదు.. అనుకున్నది అనుకున్నట్టుగా జరిగితే ఏ ప్రాబ్లెం ఉండదు.. కానీ ఏమాత్రం తారు మారు అయినా గ్రామంలో పార్టీలో చీలికలు రావడం పక్కా అంటున్నారు పార్టీలోని కొంతమంది సీనియర్ నాయకులు.. అంతర్గతంగా ఉన్న విభేదాలను సమతుల్యం చేసుకోకపోతే.. ఒచ్చే ఎంపీటీసీ ఎన్నికల్లో ఓటమిని చవిచూడక తప్పదు అనే భయం కూడా లేకపోలేదు.. పదవుల మీద ఆశతో కుర్చీకోసం జరిగే కోట్లాటను కొనసాగిస్తారా...? పార్టీ అభ్యున్నతికి.. పార్టీ నిర్ణయాలకు కట్టుబడి పని చేస్తూ ఎప్పటి లాగే అందరూ కలిసి కట్టుగా పని చేస్తారా..? విభేదాలను పక్కన పెట్టి పార్టీ అభ్యున్నతికి కృషి చేస్తారా..? లేదా..? ఇలాంటి ఎన్నో ప్రశ్నలకు సమాధానం వచ్చే ఎంపీటీసీ ఎన్నికల్లో తెలుస్తుంది అంటున్నారు గ్రామస్తులు.. చూడాలి మరి ఏం జరుగబోతుందో..

# పది మంది ఎమ్మెల్యేలతో ఎన్నికలకు వెళ్లే దమ్ముందా?

## స్పీకర్ కూడా అబద్ధాలు చెబుతారా?

## ఇంత బతుకు బతికి ఏ పార్టీనో చెప్పుకునే దమ్ము లేదు

## బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్

**సిరిసిల్ల,**

పది మంది ఎమ్మెల్యేలతో ఎన్నికలకు వెళ్లే దమ్ముందా? అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ సవాల్ విసిరారు. 66 శాతం జనం నీతోనే ఉంటే.. ఉప ఎన్నికలకు సిద్ధం కావాలని సీఎం రేవంత్‌కు ఆయన స్పష్టం చేశారు. పది మంది ఎమ్మెల్యేలు చెబుతున్నా.. అసెంబ్లీ స్పీకర్‌కు వినపడడం లేదా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం సిరిసిల్లలోని జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పంచా యతీ సర్పంచ్‌లుగా నూతనంగా ఎన్నికైన వారిని కేటీఆర్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. కడియం శ్రీహరి ఓపెన్‌గా చెప్పినా స్పీకర్‌కు కనపడలేదన్నారు. మాజీ మంత్రి పోచారం శ్రీనివాస రెడ్డిది కూడా ఓ బతుకేనా అంటూ మండిపడ్డారు. స్పీకర్ ముందు ఎమ్మెల్యేలు అబద్ధం చెప్పారని చెప్పారు. స్పీకర్ కూడా అబద్ధాలు చెబుతారా? అం టూ కేటీఆర్ సందేహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేలు, స్పీకర్‌ను చూస్తే జాలేస్తుందంటూ ఆయన వ్యంగ్యంగా అన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలు ఆడోళ్లా? మగోళ్లో తెలియడం లేదన్నారు. ఇంత బతుకు బతికి ఏ పార్టీనో చెప్పుకునే దమ్ము లేదంటూ రాజకీయ కండువాలు మార్చిన ఎమ్మెల్యేలపై నిరసన వ్యక్తం చేశారు. పదవి కోసం.. చూరు పట్టుకుని గబ్బిలం లాగా వేలా డినట్లుగా ఉందని వ్యాఖ్యానించారు. తెలంగాణలో ఇటీవల మూడు దశల్లో పంచాయతీ సర్పంచ్‌ల ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక సర్పంచ్ స్థానాలను గెలుచుకుంది. ఇక సిరిసిల్ల నియోజకవర్గంలో మొత్తం 117 సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు జరగ్గా.. వాటిలో 60 స్థానాలను బీఆర్ఎస్ గెలుచుకుంది.

# సీఎం రేవంత్ పిలుపు మేరకే మావోలు లొంగిపోయారు: డీజీపీ శివధర్ రెడ్డి

**హైదరాబాద్,**

తెలంగాణలో భారీగా మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. దాదాపు 41 మంది మావోయిస్టులు ఈరోజు (శుక్రవారం) డీజీపీ శివధర్ రెడ్డి ముందు సరెండర్ అయ్యారు. మావోయిస్టులు లొంగిపోవడంపై డీజీపీ మీడియాతో మాట్లాడుతూ... 24 ఆయుధాలతో 41 మంది మావోయిస్టులు పోలీసుల ముందు లొంగిపోయినట్లు తెలిపారు. ఏకే-47లు 3, ఎల్ఎమ్‌జీ 1, ఎస్ఎల్ఆర్ రైఫిళ్లు 5, ఇన్సాస్ రైఫిళ్ళు 7, బీజీఎల్ గన్ 1, 303 రైఫిళ్ళు 4, సింగిల్ షాట్ రైఫిల్ 1 , ఎయిర్ గన్స్ 2 మొత్తం 24 ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. లొంగిపోయిన 41 మందిలో ఇద్దరు తెలంగాణ వారు కాగా.. 39 మంది ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారు ఉన్నారన్నారు.అలాగే 11 మంది గెరిల్లా ఆర్మీ బెటాలియన్ చెందిన వారు ఉన్నట్లు తెలిపారు. 24 ఏళ్లుగా అండర్ గ్రౌండ్‌లో ఉన్న తెలంగాణకు చెందిన ఎర్రోల్ల రవి అలియాస్ సంతోష్, ప్రవీణ్ లొంగిపోయారని అన్నారు. సరెండర్ అయినట్లు చెప్పారు. అమరవీరుల దినోత్సవం సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు మావోయిస్టులు లొంగుపోయారని డీజీపీ వెల్లడించారు.

# ముందస్తు అప్రమత్తత తో విపత్తుల సమయంలో ప్రాణ నష్టాన్ని నివారించవచ్చు

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు

**నల్లగొండ , డిసెంబర్ 19 (ప్రజా జ్యోతి ప్రతినిధి )**




ముందస్తు అప్రమత్తత తో విపత్తుల సమయంలో ప్రాణ నష్టాన్ని నివారించవచ్చునని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు.శుక్రవారం, ప్రకృతి విపత్తుల నిర్వహణకు సంబంధించి మాక్ ఎక్సర్సైజ్ కార్యక్రమ నిర్వహణ, వైపరీత్యాల నివారణ నిర్వహణ చర్యలపై సిఎస్ రామకృష్ణ రావు, జాతీయ విపత్తుల నిర్వహణ ప్రాధికార సంస్థ (నేషనల్ డిజాస్టర్



మేనేజ్మెంట్ అథారిటి) అధికారులతో కలిసి, రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో హైద్రాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ నెల 22 న విపత్తుల నిర్వహణ మాక్ ఎక్సర్సైజ్ ను విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ లను ఆయన ఆదేశించారు. ముందస్తు అప్రమత్తత ద్వారా విపత్కర సమయాల్లో ప్రాణ నష్టాన్ని నివారించడంతోపాటు, ఆస్తి నష్టాలు తగ్గించగలుతామని చెప్పారు. పరిస్థితులను అంచనా వేయగలిగితే నష్టాలను తగ్గించగలుగుతామని వివరించారు. వైపరీత్యాల సమయంలో సమాచార మార్పిడి అత్యంత కీలకమని అన్నారు. ఇందుకోసం అవసరమైన అన్ని సాధనాలు వినియోగించుకోవాలని స్పష్టం చేశారు.వైపరీత్యాల సమయంలో ప్రాణాలు కాపాడటమే లక్ష్యంగా పని చేయాలని తెలిపారు. విపత్తుల సమయంలో సుమారు 35 శాఖలు సమన్వయంతో మెలగాలని తెలిపారు. వర్షపాతం, ప్రాజెక్టుల నీటిమట్టం, నీటి విడుదల, వంతెనలు, రోడ్ల స్థితి వంటి అంశాల రియల్ టైమ్ సమాచారం ప్రజలకు చేరవేయాలని చెప్పారు.అత్యవసర సమయాల్లో ప్రజలకు అవసరమయ్యే అన్ని సేవల టోల్ ఫ్రీ నంబర్ల సమాచారం ప్రజలందరికీ తెలిసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పారిశుధ్య నిర్వహణ, వైద్య సేవలు అనేవి వైపరీత్యాల సమయంలో అత్యంత కీలకమని అన్నారు. రాష్ట్రంలోని ఎస్డిఆర్ఎఫ్ బృందాలకు ఎన్డిఆర్ఎఫ్ బృందాలు సహకారం అందిస్తాయని తెలిపారు. అవసరమైతే అత్యవసర సమయాల్లో హెలికాప్టర్ సేవలు వినియోగించుకోవచ్చని అన్నారు. పరిశ్రమల్లో ప్రమాదాలు సంభవించకుండా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం జాతీయ విపత్తుల నిర్వహణ ప్రాధికార సంస్థ అధికారులు విపత్తు నివారణ చర్యలపై పలు అంశాలను కూలంకషంగా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, రెవిన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ , ఏఎస్పి రమేష్ ,జడ్పీ సీఈవో శ్రీనివాసరావు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి అగ్నిమాపక శాఖ అధికారి సందీప్ కుమార్, వివిధ శాఖల అధికారులు, సిబ్బం పాల్గొన్నారు.

# పాలన మెరవాలి.. సమస్యలు తీరాలి

## 29పంచాయతీలకు సర్పంచుల ఎన్నిక

## -డిసెంబర్ 22న ప్రమాణ స్వీకారం

నిడమనూరు, డిసెంబర్ 19(ప్రజాజ్యోతి) :పంచాయతీ ఎన్నికల పర్వం ముగిసింది. త్వరలో పల్లె పాలకులు కొలువుదీరను న్నారు. ఈ నెల 11 నుంచి 17 వరకు మూడు విడతల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహించారు. నిడమానూరు మండలాల పరిధిలో 29 పంచాయతీలు ఉన్నాయి. 29సర్పంచ్ స్థానాలు ఒక్క సర్పంచ్ కూడా ఏకగ్రీవం కాలేదు... నిడమానూరు మండలంలోని పలు గ్రామాల్లో స్థానాల్లో రిజర్వేషన్లు అనుకూలించడంతో చాలా మంది కొత్త అభ్యర్థులు బరిలో నిలిచి విజయం సాధించారు. 29 పంచాయతీలకు కొత్త సర్పంచులు రానున్నారు. వీరంతా పంచాయతీల అభివృద్ధిలో భాగస్వామ్యం కానున్నారు. ప్రత్యేక పాలనలో ఇబ్బందులు 2024 ఫిబ్రవరి 1న పల్లె పాలకుల పదవీకాలం ముగిసింది. ప్రభుత్వం ప్రత్యేకాధికారులను నియమించగా, 20 నెలలపాటు వారి పాలన కొనసాగింది. పంచాయతీల పాలకవర్గాలు లేక పోవడం, నిధుల కొరతతో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. ఎన్నికల ప్రక్రియ పూర్తికావడంతో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ ఆదేశాల మేరకు కలెక్టర్, పంచాయతీ అధికారులు ప్రత్యేక సమావేశాలు నిర్వహించి సర్పంచులు, వార్డు సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. తొలుత ఈ నెల 20న ఖరారు చేయగా, ముహూర్తం కారణాలతో ప్రమాణ స్వీకారణ తేదీని ఈ నెల 22కు మార్చారు.

**-అభివృద్ధిపై ఆశలు**

ప్రమాణ స్వీకారం అనంతరం కొత్త సర్పంచులు కొలువుదీరనున్నారు. రెండేళ్లుగా ఎదురుచూస్తున్న పంచాయతీల్లో కొత్త పాలకవర్గంతో గ్రామాభివృద్ధి పనులు వేగవంతం కానున్నాయి. ప్రమాణ స్వీకారం తర్వాత తొలిరోజు గ్రామాభివృద్ధిపై చర్చ నిర్వహించనున్నారు. ప్రత్యేకాధికారుల పాలనలో కుంటుపడిన అభివృద్ధి, నిధుల కొరత వంటి సవాళ్లను సర్పంచులు ఎదుర్కోవాల్సి ఉంది. ఇవేకాక ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలపై నా దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.



# ఆదివాసులు, గిరిజనులకు ఏం చేశారో వెల్లడించాలి

**సంక్షేమం పక్కనపెట్టి ఫుట్‌బాల్‌పై రూ.10 కోట్లు ఖర్చు..**

**ముగ్గురు మంత్రులు ఉన్నా కొత్తగూడెంకు ప్రాధాన్యం లేదు**

**ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటులో నిర్లక్ష్యం**

**కొత్తగూడెం బైపాస్ రోడ్డు త్వరగా పూర్తి చేయాలి**

**తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత**

**భద్రాద్రి కొత్తగూడెం,**

ఆదివాసులు, గిరిజనులపై సీఎం రేవంత్ రెడ్డి , మంత్రి సీతక్క శ్వేతపత్రం విడుదల చేయాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమా ండ్ చేశారు. శుక్రవారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్ పాలనలో ఆదివాసులు, గిరిజనులకు ఏం చేశారో వెల్లడించాలన్నారు. సింగరేణి పుట్టినిల్లు ఇల్లందులో కొత్త బొగ్గు బావులు మొదలు పెట్టాలని అన్నారు. సింగరేణి కార్మికులు సంక్షేమం కోసం కాకుండా సీఎం రేవంత్ ఫుట్ బాల్ కోసం పది కోట్లు ఖర్చు చేశారని ఆరోపించారు. ముగ్గురు మంత్రులు ఉన్న జిల్లాలో కొత్తగూడెంకు ప్రాధాన్యం లేదని విమర్శించారు. ఒక మంత్రి కొత్తగూడెంను దత్తత తీసుకోవాలని.. కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో సౌకర్యాలు పెంచాలన్నారు. మణుగూరు ఓసీ 2 ప్రైవేటీకరణ అడ్డుకుంటామని స్పష్టం చేశారు. సీతారామ ప్రాజెక్టు నీళ్లు భద్రాద్రి జిల్లాలో పొలాలకు అందించాలని డిమాండ్ చేశారు. ఆంధ్రాలో విలీనమైన ఎటపాక పురుషోత్తమ పట్నం, గుం డాల, పిచుకులపాడు, కన్నాయిగూడెం గ్రామాలను భద్రాచలంలో కలపాల న్నారు. పరిపాలన సౌలభ్యం కోసం ఐదు గ్రామాలను భద్రాచలంలో కలపాలని ఏపీ సీఎం చంద్రబాబుకు కవిత విజ్ఞప్తి చేశారు. అలాగే అశ్వరావుపేట పెద్ద వాగు ప్రాజెక్ట్ ఆధునీకరణ పనులు పూర్తి చేయాలని రెండు రాష్ట్ర ప్రభుత్వాలకు వినతి చేశారు. ప్రసాద్ స్కీంలో భద్రాచలం రామాలయానికి రెండు వందల కోట్లు నిధులు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీకి నిధులు ఎందుకు విడుదల చేయలేదని ప్రశ్నించారు. కొత్తగూడెంలో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటులో గత ప్రభుత్వం, ఈ ప్రభుత్వం నిర్లక్ష్యం చేశాయని విమర్శించారు. కొత్తగూడెం బైపాస్ రోడ్డు త్వరగా పూర్తి చేయాలన్నారు. ఆదివాసులు, గిరిజనులకు రిజర్వేషన్లు ఉన్నాయని వారిని నిర్లక్ష్యం చేయొద్దన్నారు. సింగరేణి నిర్వాసిత గ్రామాల ప్రజలకు న్యాయం చేయాలని కవిత డిమాండ్ చేశారు.



# పల్లె పోరు.. యువత జోరు

**-పలువురు సర్పంచులుగా ఎన్నిక**

**-ప్రజాసేవలో మొదటి అడుగు..**

**-తొలి ప్రయత్నంలోనే విజయం**

**-పాలన తీరుపై సర్వత్రా ఆసక్తి,**



**నిడమానూరు, డిసెంబర్ 19(ప్రజాజ్యోతి):**

దాదాపు రెండేళ్లుగా ఎదురుచూసిన పంచాయతీ ఎన్నికలు ముగిశాయి. మూడు విడతలుగా జరిగిన ఎన్నికల్లో పల్లె ఓటర్లు పంచాయతీ పాలకులు ఎన్నుకున్నారు. అయితే ఈ ఎన్నికల బరిలో నిలిచిన యువతకు ఓటర్లు అగ్రతాం బూలం ఇచ్చారు. తమ తీర్పుద్వారా వారికి పెద్ద పీట వేశారు. మెజార్టీ గ్రామాల్లో యువతనే తమ ప్రతినిధులుగా ఎన్నుకున్నారు. ఈ పరిణామం రాజకీయాల్లో కొత్త ఒరవడికి నాంది పలుకుతోంది. రాజకీయాలపై యువత ధోరణిలో వస్తున్న మార్పునకు సంకేతంగా నిలుస్తోంది. మరో వైపు ప్రజలు కూడా నవతరాన్ని రాజకీయాల్లోకి ఆహ్వానిస్తున్నట్లు స్పష్టమవుతోంది. ఇందులో పలువురు అభ్యర్థులు తొలిప్రయత్నంలో విజయబావుటా ఎగరేసి పల్లెపాలన పగ్గాలు అందుకోవడం విశేషం.

**-తొలిమెట్టు సర్పంచ్..**

రాజకీయాల్లో రాణించేందుకు సర్పంచ్ పదవిని అంతా తొలిమెట్టుగా భావిస్తుంటారు. ఎంపీ, మంత్రులు, ఎమ్మెల్యేలుగా చట్టసభల్లో రాణించిన, ప్రస్తుతం ఆయా పదవుల్లో కొనసాగుతున్న వారిలో ఎంతోమంది ఇలా సర్పంచులుగా సేవలందించిన వారే. అలాంటి సర్పంచ్ పదవుల పై యువత ప్రత్యేక దృష్టి సారించింది. రాజకీయాలంటేనే అంతగా ఆసక్తి చూపని వారు ఈసారి పోటీకి జై కొట్టారు. ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావాలని భావించిన యువతరం తమ ఊరి బాగుకోసం ముందడుగు వేసింది. నిత్యం ఊరిలో, ప్రజల్లో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి దృష్టి సారించారు. కష్టసుఖాల్లో తోడుగా నిలిచారు. పోటీకి దిగిన తొలి ప్రయత్నంలోనే ప్రజల మెప్పు పొంది ఊరి సర్పంచులుగా విజయం సాధించారు. సర్పంచ్ సాబ్.. అని పిలిపించుకుంటున్నారు. అత్యధిక గ్రామాల్లో 25 నుంచి 35 ఏళ్లలోపు యువతీయువకులు సర్పంచులుగా ఎన్నిక కావడం రాజకీయాలపై యువతలో వస్తున్న మార్పునకు నాందిగా నిలుస్తోంది. డబ్బుతో ముడిపడిన ప్రస్తుత రాజకీయాల్లో చేతి చమురు వదిలించుకుంటేనే గాని పదవి దక్కదనే భావన పూర్తిగా వ్యతిరేకమని నిరూపించారు. గ్రామంలో పట్టు పెంచుకునేలా ప్రజలకు చేదోడు.. వాదోడుగా నిలిస్తే విజయం అసాధ్యమేమి కాదని తమ గెలుపుతో సత్తా చాటారు. ఇదే స్ఫూర్తితో త్వరలో జరగనున్న మండల, జిల్లా పరిషత్ ఎన్నికల్లో మరింత మంది యూత్ పోటీ పడే అవకాశం లేకపోలేదు. ఇది మంచి



రాజకీయ పరిణామంగా చెప్పవచ్చు.

**-పాలనపై సర్వత్రా ఆసక్తి..**

రాజకీయాల్లోకి కొత్తగా అడుగిడి ఎన్నికల్లో అంతగా ఖర్చు చేయకున్నా చాలామంది యువతీయువకులు ఈసారి సర్పంచులుగా ఎన్నికయ్యారు. వారి కుటుంబాలకు పొలిటికల్ బ్యాక్ గ్రౌండ్ అంతగా లేదు. ఇందులో స్వతంత్రులూ ఎక్కువ మందే ఉన్నారు. అలాంటి వారు పల్లె పాలనలో ఎలాంటి ముద్ర వేస్తారనే దానిపై ప్రజల్లో ఆసక్తి నెలకొంది. తమపై నమ్మకముంచి గెలిపించిన ప్రజల మన్ననలను పొందేలా పరిపాలిస్తామని పలువురు యువ సర్పంచులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

**-గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా: ఐతగోని మధు, ఎర్రబెల్లి సర్పంచ్, నిడమానూరు**

తొలిసారి సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసిన నన్ను మా గ్రామస్థులు ఆశీర్వదించి గె లిపించారు. నాపై వారు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పనిచేస్తా. గ్రామంలోని సమస్యలు పరిష్కరించేందుకు ప్రత్యేక కృషి చేస్తాను. ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి సహకారంతో గ్రామానికి వీలైనన్ని అధిక నిధులు తెప్పించి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా.

**- గ్రామస్థులకు అండగా ఉంటా: చిత్రం సంతోష్,మారుపాక, నిడమనూరు**

గ్రామంలో ఏ సమస్య వచ్చినా ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటాను. ప్రజలకు అవసరమైన కనీస మౌలిక వసతులు కల్పించేలా ప్రత్యేక కృషి చేస్తాను. ప్రభుత్వం నుంచి వచ్చే నిధులతోపాటు ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి సహకారంతో మరిన్ని నిధులు తెప్పించి అభివృద్ధికి పాటుపడతా. నన్ను గెలిపించిన ప్రజలకు రుణపడి సేవచేస్తా